




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


యువతే దేశానికి బ్రాండ్ అంబాసిడర్లు !!




MONDAY 1ST SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 156 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 1 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 1556 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# అసెంబ్లీలో వాడివేడి చర్చ

## హరీష్‌రావు తప్పు చేశారని కమిషన్ చెప్పింది: ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్:
కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై తెలంగాణ అసెంబ్లీలో వాడివేడి చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కీలక నేత హరీష్ రావు అసంపూర్తి సమాచారంతో తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2015, మార్చి 13వ తేదీన కేంద్ర మంత్రి ఉమా భారతి.. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత ఉందని లేఖ రాశారని సీఎం తెలిపారు. 205 టీఎంసీల నీటి లభ్యత ఉందని ఆమె చెప్పినట్లు సభకు వెల్లడించారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టుకోవాలని అప్పటి కేంద్ర మంత్రి చెప్పారన్నారు. రికార్డులను తొక్కిపెట్టి ప్రాజెక్ట్ డిజైన్ మార్చారంటూ బీఆర్ఎస్ పై ముఖ్యమంత్రి రేవంత్ మండిపడ్డారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'హరీష్ రావు తప్పు చేశారని కాళేశ్వరం కమిషన్ చెప్పింది.



# హైదరాబాద్ విమోచన దినోత్సవం ముందు ప్రధాని మోదీ సందేశం



హైదరాబాద్, ఆగస్టు31,: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ(ఆదివారం) 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని బోరబండ సైట్%-%3, ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారని.. అలాగే భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేతృత్వంలోని 'ఆపరేషన్ పోలో'ను ప్రశంసించారని తెలిపారు కిషన్‌రెడ్డి.

## 14 ఏళ్ల తర్వాత ఆగస్టులోనే అత్యధిక వర్షపాతం..

### ఈ ప్రాంతాల్లో భారీగా నమోదు..



మీకు ఇప్పటివరకు దేశంలో కురిసిన భారీ వర్షాల రికార్డ్ గురించి తెలుసా? ఆగస్టు నెలలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వర్షాలు కురిశాయి. ముఖ్యంగా వాయవ్య భారతదేశంలో 2001 తర్వాత ఇంత భారీ వర్షపాతం నమోదు కావడం ఇదే మొదటిసారి.

భారత వాతావరణ శాఖ చెప్పిన డేటా ప్రకారం, ఈ ఆగస్టులో 265 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 34.5% ఎక్కువ. అంటే, గత 14 ఏళ్లలో ఆగస్టు నెలలో ఇదే అత్యధిక వర్షపాతం 1901 నుంచి ఈ లెక్కలను చూస్తే, ఇది 13వ అత్యధిక వర్షపాతం కావడం విశేషం.

వాయవ్య భారతంలో హవా

ఈ సీజన్‌లో జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలూ వాయవ్య భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి. జూన్‌లో 111 మి.మీ వర్షం (42% ఎక్కువ), జూలైలో 237.4 మి.మీ (13% ఎక్కువ) నమోదైంది. ఇక ఆగస్టులో 265 మి.మీతో సాధారణం 197.1 మి.మీ కంటే చాలా ఎక్కువ.

# లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నాలుగేళ్లలోనే కూలింది

హైదరాబాద్, ఆగస్టు31,:
కాళేశ్వరం కమిషన్ నివేదికపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై లఘుచర్చను ప్రారంభించారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.87,449 కోట్ల ఖర్చు అయిందని తెలిపారు. నిరుపయోగంగా మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ఉన్నాయని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ కూలిందని వివరించారు. 20 నెలల నుంచి ఈ ప్రాజెక్టు నిరుపయోగంగా ఉండటం బాధాకరమని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.

అతిపెద్ద ప్రాజెక్టుగా కాళేశ్వరం పనులను కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిందని గుర్తుచేశారు. తెలంగాణకు





## రైల్వే ప్రయాణికులు బంపర్ ఆఫర్..

### టిక్కెట్ రిజర్వేషన్‌పై 20% డిస్కౌంట్..!



## ఎస్‌బీఐ బ్యాంకులో భారీ కుంభకోణం..

ఏకంగా రూ.13 కోట్లు కాజేసిన సిబ్బంది! 44 మంది అరెస్ట్..




## జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు..!

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం మోగింది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శనివారం(ఆగస్టు 30) %వీూజ ్ౌూజ% ల ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేసిన అన్ని ప్రాదేశిక నియోజకవర్గాల



# యువతే దేశానికి బ్రాండ్ అంబాసిడర్లు !!

హైదరాబాద్, : మన దేశానికి యువతే గొప్ప బలమని, వారికి విద్య ఒక అద్భుతమైన బహుమతి, శక్తివంతమైన ఆయుధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి( అన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని లక్ష్యంగా తెలంగాణలో 'యంగ్ ఇండియా' పేరిట పలు కార్యక్రమాలు ప్రారంభించామని ఆయన వెల్లడించారు.కేరళలోని అలప్పుజలో జరిగిన 'ఎంపీ మెరిట్ అవార్డు%-2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ పాల్గొని విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా సీఎం రేవంత్.. పేదలు, అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తున్నకేసీ వేణుగోపాల్ ను ప్రశంసించారు. ఆయన ప్రారంభించిన మెరిట్ అవార్డులు విద్యార్థులను ప్రోత్సహించడానికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. కేరళ విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శమని, తెలంగాణలో కూడా విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రాష్ట్ర జీడీపీని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలం కు చేర్చడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.కేవలం 55 రోజుల్లోనే 11,055 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు గుర్తుచేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ వంటి ప్రాజెక్టులు ఇప్పటికే ప్రారంభించినట్లు వివరించారు.యువత రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని, ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, 21 ఏళ్ల వయసు నుంచే ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు రాజ్యాంగ సవరణ అవసరమని అభిప్రాయపడ్డారు. యువతే దేశానికి, కాంగ్రెస్ పార్టీకి నిజమైన బలం, వారే బ్రాండ్ అంబాసిడర్లు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నాలుగేళ్లలోనే కూలింది

ఇది చాలా బాధాకరమైన రోజు అని అభిప్రాయపడ్డారు. ప్రాణహిత – చేవెళ్ల కట్టాలని 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. ప్రాణహిత – చేవెళ్లపై 2014 నాటికే రూ. 11,600 కోట్లను అప్పటి ప్రభుత్వం ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు సరికాదని నాటి ప్రభుత్వ కమిటీ చెప్పిందని వివరించారు. వాప్కోస్ రిపోర్టు రావడానికి ముందే మేడిగడ్డ బ్యారేజ్‌ను కట్టాలని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని.. సాంకేతిక అంశాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. అయితే మంత్రి ఉత్తమ్ ప్రసంగానికి అడుగడుగునా బీఆర్ఎస్ నేతలు అడ్డుపడారు.

కేబినెట్ అనుమతి లేకుండానే కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ ప్రభుత్వం ముందుకు వెళ్లిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. కాళేశ్వరం పూర్తి చేయడానికి రూ.లక్షా 27 వేలకోట్లు అవసరమని పేర్కొన్నారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష ఎకరాల కొత్త ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదని తెలిపారు. లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టు నాలుగు ఏళ్లలోనే కూలిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుంచే ఈ ప్రాజెక్టులో లోపాలు బయట పడ్డాయని క్లారిటీ ఇచ్చారు. బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయొద్దని అధికారులు చెప్పినా బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వినలేదని.. దాని ఫలితంగానే మేడిగడ్డ బ్యారేజ్ కూలిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.

అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ మాట్లాడిన కీలక అంశాలివే..కాళేశ్వరం పూర్తి చేయడానికి రూ.లక్షా 27 వేలకోట్లు అవసరం. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ ఆరు పిల్లర్లు కూలాయి.

కాళేశ్వరం ద్వారా ఐదేళ్లలో 162 టీఎంసీలు మాత్రమే లిఫ్ట్ చేశారు.అందులో 30 టీఎంసీలు మళ్లీ సముద్రంలోకి వదిలేశారు.రూ.లక్ష కోట్ల ప్రాజెక్టుతో ఐదేళ్లలో 101 టీఎంసీలు మాత్రమే ఉపయోగం ఏడాదికి సగటున 20 టీఎంసీలు మాత్రమే ఉపయోగపడ్డాయి.లక్ష కోట్లు ఖర్చుపెట్టి కొత్తగా రెండు లక్షల ఎకరాలకూ నీరివ్వలేదు.రూ.లక్ష కోట్ల ప్రాజెక్టు ఆరేళ్లలోనే కూలిపోయింది.బ్యారేజ్ కట్టి డ్యామ్‌లా వినియోగించడం వల్లే మేడిగడ్డ కూలింది.కెపాసిటీకి మించి స్టోరేజ్ చేయడం వల్లే డ్యామేజ్ జరిగింది.అధికారులు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదు.కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కుంగిపోయింది.మేము కాళేశ్వరం వినియోగించకపోయినా రికార్డుస్థాయి పంట పండిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.మేడిగడ్డ కూలడానికి చాలా కారణాలు ఉన్నాయని %చీణూా% చెప్పింది.నిర్మాణం, నాణ్యత లోపాలు ఉన్నాయని %చీణూా% చెప్పింది.మీరు కట్టిన ప్రాజెక్టు మీ హయాంలోనే కూలిపోయింది.మిమ్మల్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.కాళేశ్వరంపై మాకు కక్ష సాధింపు లేదు.బీఆర్ఎస్ వల్ల తెలంగాణకు శాశ్వత నష్టం జరిగింది.పీసీ ఘోష్ కమిషన్ పారదర్శకంగా విచారణ జరిపింది.మూడు బ్యారేజీలను కమిషన్ పరిశీలించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు.కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్‌లను కమిషన్ ప్రశ్నించింది.మాకు కక్ష సాధింపు లేదు.. నిజం తెలియాలన్నదే మా ఉద్దేశం.చేసింది చాలదన్నట్లు కమిషన్‌పైనా బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు.పీసీ ఘోష్ కమిషన్‌ను కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శించారు.కమిషన్ నివేదికను అసెంబ్లీలో పెట్టొద్దని కోర్టుకు కూడా వెళ్లారు.నిజాలను ఎవరూ దాచిపెడుతున్నారో మీరే ఆలోచించుకోవాలి.కాళేశ్వరం తప్పిదాలకు కేసీఆర్‌దే పూర్తి బాధ్యత అని కమిషన్ తేల్చింది.
అనుమతులు రాకముందే పనులు ప్రారంభించారు.అనుమతులు రాకముందే కాంట్రాక్టులు అప్పగించారు.తుమ్మిడిహట్టి దగ్గర నీళ్లు లేవనే వాదన అబద్ధం.
కాళేశ్వరం తప్పిదాలపై అందరి సూచనల మేరకే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎస్‌బీఐ బ్యాంకులో

# భారీ కుంభకోణం..

మంచిర్యాల, ఆగస్ట్ 31: మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్రాంచ్ 2లో జరిగిన భారీ మోసం స్థానికంగా సంచలనం సృష్టించింది. బ్రాంక్ క్యాషియర్‌గా పనిచేస్తున్న నరిగె రవీందర్ అనే వ్యక్తి ఏకంగా రూ. 13 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు, రూ. 1.1 కోట్ల నగదు కాజేసి పరారయ్యాడు. ఆగస్టు 22న జరిగిన అంతర్గత ఆడిట్‌లో ఈ విషయం తేటతెల్లమైంది. ఇది జిల్లాలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద బ్యాంకు దోపిడీల్లో ఒకటిగా నిలిచింది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో చెన్నూరు పట్టణంలో ఒక్కసారిగా హై టెన్షన్ వాతావరణం నెలకొంది.
ఎస్‌బీఐ బ్రాంచ్ 2లో 402 మంది ఖాతాదారులకు చెందిన 20.496 కిలోగ్రాముల బంగారు ఆభరణాలు మాయమైనట్టు ఇటీవల జరిగిన ఆడిట్‌లో తేలింది. ఈ బంగారం విలువ రూ. 12.61 కోట్లు. అంతేకాకుండా రూ. 1.10 కోట్ల నగదు కూడా ఆగమైంది. దీంతో మొత్తం మోసం రూ. 13.71 కోట్లకు చేరింది. క్యాషియర్ రవీందర్ ఈ మోసాన్ని చివరి 10 నెలల్లో విడతలవారీగా చేపట్టినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఖాతాదారులు బంగారం లోన్‌ల కోసం ఇచ్చిన ఆభరణాలు, నగదు డిపాజిట్‌లను రవీందర్ బ్యాంకు రికార్డుల్లో సరిగ్గా చూపించినా.. గుట్టుచప్పుడుకాకుండా వాటిని తన జేబులోకి మళ్లించుకున్నాడు. ఆ ఆభరణాలను వేరే ప్రైవేటు బ్యాంకుల్లో మళ్లీ తాకట్టు పెట్టి, డబ్బులు దారి మళ్లించినట్టు పోలీసుల విచారణలో తేలింది. ఇలా రోజువారీగా కొంచెం, కొంచెం బంగారు తీసుకెళ్లడం వల్ల ఎవరికీ అనుమానం కలగలేదని పోలీసులు చెబుతున్నారు.

రవీందర్ జైపూర్ మండల్‌లోని శెట్ పెల్లి గ్రామానికి చెందినవాడు. బ్రాంచ్‌లో క్యాషియర్‌గా పనిచేస్తూ, ఖాతాదారుల నమ్మకాన్ని దుర్వినియోగం చేశాడు. ఆడిట్ ప్రారంభమైన ఆగస్టు 22నే అతడు ఫోన్‌ను ఆఫ్ చేసి, పరారయ్యాడు. చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు చేసిన అనంతరం తదితర సెక్షన్‌ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం తొమ్మిది మంది నిందితులపై కేసు దాఖలైంది. ఇందులో రవీందర్ ప్రధాన నిందితుడు. రామగుండం కమిషనర్ ఆంబర్ కిషోర్ ఝా, పోలీస్ బృందాలు సీసీటీవీ ఫుటేజ్‌లు, ట్రాన్సాక్షన్ లాగ్‌లు, ఫింగర్‌ప్రింట్ ట్రైల్స్‌ను సేకరించించారు. చెన్నూరు పట్టణంలోని చాలా మంది రైతులు, చిన్న వ్యాపారులు ఈ బ్రాంచ్‌లో బంగారం లోన్‌లు తీసుకున్నారు.

మా బంగారం ఎక్కడిపోయింది?, మా డబ్బులు తిరిగి వస్తాయా?, ఎంతకాలంగా ఈ మోసం జరిగింది?, ఇంకా ఎంత మోసం జరిగి ఉండవచ్చు? అని భాదితులు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన బ్యాంకింగ్ వ్యవస్థలో భద్రతా లోపాలను బయటపెట్టింది. తాజా ఘటనతో ఎందుకు ఇంతకాలం ఎవరికీ అనుమానం కలగలేదు? రోజువారీ ట్రాన్సాక్షన్‌లలో చెక్‌లు ఎందుకు లేవు? అనే ప్రశ్నలు లేవనెత్తాయి. వారం రోజుల పాటు వివిధ కోణాల్లో విచారణ జరిపిన పోలీసులు ఎట్టకేలకు రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి నిందితుల వివరాలు వెల్లడించారు. ఈ స్కామ్ లో ప్రధాన నిందితుడిగా ఉన్న నరిగె రవీందర్ తో పాటు మరో 44 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో ముగ్గురు ప్రధాన నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన క్యాషియర్ రవీందర్‌తోపాటు బ్యాంక్ మేనేజర్, మరో 8 మంది సిబ్బంది ఉన్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.

వారి వద్ద నుండి15.237 కిలోల బంగారు ఆభరణాలు, రూ. లక్ష 22 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో ఈ తతంగం నడిపినట్లు కమిషన్ చెప్పారు. అనంతరం కేసు నమోదు చేసి నిందితులను కటకటాల్లోకి పంపించినట్లు ఆయన వివరించారు. ఈ వ్యవహారంలో మరింత లోతుగా విశ్లేషణ చేసి ఎంతటి వారున్న వదిలేదేది లేదని, శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కేసు పురోగతిలో కీలకపాత్ర పోషించిన పోలీసులకు నగదు పురస్కారం అందచేసి కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

# రైల్వే ప్రయాణికులు బంపర్ ఆఫర్..

ఈ పండుగ సీజన్‌లో మీరు బయటకు వెళ్లాలని, సొంతూరుకు వెళ్లాలని ప్లాన్ చేసుకుంటున్నారా? రైల్వే నుండి ఒక గొప్ప శుభవార్త వచ్చింది. భారతీయ రైల్వే తన ప్రయాణీకుల కోసం ఒక ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఇందులో మీరు రెండు టిక్కెట్లను కలిపి బుక్ చేసుకుంటే, మీకు 20 శాతం ప్రత్యక్ష తగ్గింపు లభిస్తుంది. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, రైల్వేలు %=ఖఱశ్రీూఅవ% అనే కొత్త మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. మీరు కోరుకుంటే, మీరు రైల్వే స్టేషన్‌కు వెళ్లి కౌంటర్ నుండి ఈ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు.

ఈ పథకానికి రైల్వేలు నిర్దిష్ట తేదీలను నిర్ణయించాయి. మీరు అయా తేదీలలో ప్రయాణించినట్లయితే మాత్రమే మీకు డిస్కౌంట్లు లభిస్తాయి. మీ బయటికి ప్రయాణం అక్టోబర్ 13 నుండి అక్టోబర్ 26, 2025 మధ్య ఉండాలి. అయితే, తిరుగు ప్రయాణం నవంబర్ 17 నుండి డిసెంబర్ 1, 2025 మధ్య ఉండాలి. గుర్తుంచుకోండి, మీరు రెండు వైపులా కలిసి అప్ అండ్ డౌన్ టిక్కెట్లు బుక్ చేసుకుంటేనే ఈ డిస్కౌంట్ లభిస్తుంది. అంటే, మీరు వేర్వేరు రోజులలో తిరుగు ప్రయాణానికి టిక్కెట్లు బుక్ చేసుకోలేరు. అలాగే, స్టేషన్, రైలు తరగతి, ప్రయాణీకుల సంఖ్య కూడా ఒకేలా ఉండాలి.

రైల్ వన్ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం ఎలా:
రైల్వేస్ ప్రయాణీకుల సౌలభ్యం కోసం కొత్త మొబైల్ యాప్‌ను ప్రారంభించింది.
రైల్‌వన్ యాప్ ఆండ్రాయిడ్, ఐఫోన్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది.
టిక్కెట్లు బుక్ చేసుకోవడం చాలా సులభం.
ముందుగా మీ మొబైల్‌లో రైల్‌వన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.
యాప్‌ను తెరిచిన తర్వాత, మీరు mPIN లేదా వేలిముద్రతో లాగిన్ అవ్వవచ్చు.
యాప్ హోమ్‌పేజీలో 'అవైల్ ఫెస్టివ్ ప్యాకేజీ' అనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది.
బుకింగ్ ప్రక్రియ ఇక్కడి నుండి ప్రారంభమవుతుంది.
ఇప్పుడు ముందుగా, మీ ప్రయాణ వివరాలను నమోదు చేయండి. ఎక్కడి నుండి ఎక్కడికి, ఏ తేదీ (అక్టోబర్ 13 నుండి 26 మధ్య) వంటివి ఎంట్రీ చేయాలి. టికెట్ బుక్ చేసుకున్న తర్వాత, మీకు PNR నంబర్ లభిస్తుంది. తర్వాత, మీకు యాప్‌లో మరొక ఎంపిక లభిస్తుంది, బుక్ రిటర్న్ టికెట్ (20% డిస్కౌంట్). ఇక్కడ క్లిక్ చేసిన తర్వాత, యాప్ ఆటోమేటిక్‌గా మీ స్టేషన్, తరగతి, ప్రయాణీకుల వివరాలను పూరిస్తుంది. ఇప్పుడు మీరు తిరిగి వచ్చే తేదీని (నవంబర్ 17 నుండి డిసెంబర్ 1 మధ్య) ఎంచుకోవాలి. మీరు చెల్లింపు చేసిన వెంటనే, మీకు టికెట్‌పై నేరుగా 20% తగ్గింపు లభిస్తుంది.

టికెట్ కౌంటర్ నుండి డిస్కౌంట్

మీరు మొబైల్ యాప్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోకూడదనుకుంటే, పర్వాలేదు. మీరు రైల్వే స్టేషన్ రిజర్వేషన్ కౌంటర్ నుండి కూడా ఈ పథకాన్ని పొందవచ్చు. ఒకే షరతు ఏమిటంటే మీరు రెండు ట్రిప్పులకు ఒకేసారి టిక్కెట్లు బుక్ చేసుకోవాలి. తేదీలు పథకంలో పేర్కొన్న విధంగానే ఉండాలి.

దీన్ని గుర్తుంచుకోండి

ఈ పథకం అందరికీ వర్తిస్తుంది, కానీ కొన్ని షరతులతో. మీ ప్రయాణాలు, వెళ్ళడం, రావడం రెండూ నిర్ణీత తేదీలలోపు ఉంటేనే ఈ తగ్గింపు లభిస్తుంది. టికెట్ బుకింగ్ ఒకేసారి చేయాలి. మీరు రెండు వేర్వేరు సమయాల్లో టికెట్ బుక్ చేసుకుంటే, మీకు తగ్గింపు లభించదు. అలాగే, స్టేషన్, తరగతి, రెండు ప్రయాణాలలోని ప్రయాణీకుల సంఖ్య ఒకేలా ఉండాలి. %=ఖఱశ్రీూఅవ% యాప్‌తో, మీరు టిక్కెట్లు పొందడమే కాకుండా, రైలు లోకేషన్ స్టేటస్, ఆహారాన్ని ఆర్డర్ చేయడం, టాక్సీ బుకింగ్ వంటి సౌకర్యాలను కూడా పొందవచ్చు.



## జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు

# సన్నాహాలు..!

పరిధిలో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను రూపొందించి ప్రచురించాలని జిల్లా ఎన్నికల అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది.
ఎన్నికలు నిర్వహణకు అయా జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ఎన్నికల. సెప్టెంబరు 10వ తేదీ నాటికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించాలని పేర్కొంది. సెప్టెంబరు 6వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈసీ కోరింది. అలాగే పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలు ప్రచురించాలని, సెప్టెంబర్ 6 నుంచి 8వ తేదీ వరకు అభ్యంతరాలు, వినతులు స్వీకరించాలని సూచించింది. ఇక సెప్టెంబర్ 8వ తేదీన జిల్లా స్థాయిలో కలెక్టర్లు, మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, సెప్టెంబర్ 9వ తేదీన అభ్యంతరాలు, వినతులు పరిష్కరించాలని కోరింది. ఇక సెప్టెంబర్ 10వ తేదీన తుది ఓటర్ల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాలు ముద్రించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.

ఇదిలావుంటే ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. గడువు ముగిసినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.

## 14 ఏళ్ల తర్వాత ఆగస్టులోనే అత్యధిక

# వర్షపాతం..

మొత్తంగా జూన్ 1 నుంచి ఆగస్టు 31 వరకు 614.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం 484.9 మి.మీ కంటే 27% ఎక్కువ. ఈ భారీ వర్షాలకు కారణం? యాక్టివ్ మాన్సూన్ పరిస్థితులు వర్షాలను మరింత పెంచాయని చెబుతోంది.

పంజాబ్‌లో దశాబ్దాల తర్వాత వరదలు

ఈ భారీ వర్షాలు ఓవైపు ప్రకృతి అందాలను తెచ్చినా, మరోవైపు మాత్రం కొన్ని ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించాయి. పంజాబ్‌లో దశాబ్దాల తర్వాత ఇంత భారీ వరదలు వచ్చాయి. నదులు ఉప్పొంగి, కాలువలు పొంగిపొర్లడంతో వేల హెక్టార్ల వ్యవసాయ భూములు నీట మునిగాయి. లక్షలాది మంది స్థానికులు నిరాశ్రయులయ్యారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కశ్మీర్‌లో కూడా క్లౌడ్‌బర్స్టులు ఫ్లాష్ ఫ్లడ్స్ కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. ఈ విపత్తులు ఆ ప్రాంతాల్లో జనజీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి.

దక్షిణ భారతంలోనూ

ఇక దక్షిణ భారతదేశం విషయానికొస్తే ఆగస్టులో 250.6 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 31% ఎక్కువ. 2001 నుంచి ఇది మూడో అత్యధిక వర్షపాతం. 1901 నుంచి ఎనిమిదో అత్యధికం. జూన్ నుంచి ఆగస్టు వరకు మొత్తం 607.7 మి.మీ వర్షం కురిసింది. ఇది సాధారణం 556.2 మి.మీ కంటే 9.3% ఎక్కువ. దక్షిణాదిలో కూడా వర్షాలు బాగానే కురిశాయి. కానీ వాయవ్య భారతదేశంతో పోలిస్తే విపత్తులు తక్కువ.

దేశవ్యాప్తంగా వర్షాల స్థితి

మొత్తం దేశంలో ఆగస్టులో 268.1 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 5% ఎక్కువ. జూన్ నుంచి ఆగస్టు వరకు 743.1 మి.మీ వర్షం కురిసింది, ఇది సాధారణం కంటే 6% ఎక్కువ. ఈ సంవత్సరం మాన్సూన్ సీజన్ దేశవ్యాప్తంగా చాలా యాక్టివ్‌గా ఉందని చెప్పొచ్చు. కొన్ని ప్రాంతాల్లో ఈ వర్షాలు సంతోషాన్ని తెచ్చినా, మరికొన్ని చోట్ల విధ్వంసాన్ని మిగిల్చాయి.

# అసెంబ్లీలో వాడివేడి చర్చ

వాస్తవాలు బయటపెట్టారు కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు. చర్చను తప్పుదోవ పట్టించొద్దు. మీరు ఏం విచారణ కోరుకుంటున్నారో చెప్పండి. ఈడీ, సీబీఐ, సిట్, సీఐడీ ఏది కావాలో చెప్పండి. రాష్ట్రాన్ని దోపిడీ చేసి మళ్లీ తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రాణహితలో నీళ్లు ఉన్నాయని ఉమాభారతి లేఖలో ఉంది.

నీళ్లు ఉన్నాయని చెప్పిన తర్వాత మళ్లీ ఎందుకు అడిగారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పలేదు. అప్పట్లో చర్చంతా ప్రాజెక్టు ఎత్తు గురించే జరిగింది. 148 మీటర్ల ఎత్తులో కట్టుకోవాలని మహారాష్ట్ర చెప్పింది. ప్రాజెక్టు లొకేషన్ ఎందుకు మార్చారో చెప్పండి. కేసీఆర్‌కు ధనాశ, దురాశ కలిగినట్లున్నాయి. రూ.లక్ష కోట్లు కొల్లగొట్టాలనే దురుద్దేశంతోనే కాళేశ్వరం నిర్మాణం జరిగింది.

రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ నివేదికను కావాలనే తొక్కిపెట్టారు. అన్ని అంశాలపై చీఫ్ ఇంజినీర్ హరిరామ్ స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారని కమిషన్ నివేదిక చెప్పింది. ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారని కమిషన్ నివేదిక చెప్పింది. ఆంధ్రా పాలనలో అన్యాయం జరిగింది కాబట్టే తెలంగాణ తెచ్చుకున్నాం ఏనుగులను తినేవాళ్లు పోయారు.. పీనుగులను తినేవాళ్లు వచ్చారు. నిజాలు తెలుస్తాయనే నివేదికపై చర్చను అడ్డుకుంటున్నారు. మీరు చేసిన తప్పులు ఎంత దాచాలన్నా దాగవు. అర్ధరాత్రి 2 గంటల వరకైనా చర్చకు సిద్ధం' అని అన్నారు.

# హైదరాబాద్ విమోచన దినోత్సవం ముందు ప్రధాని మోదీ సందేశం

హైదరాబాద్ ప్రజల నిస్వార్థ త్యాగాలను మోదీ గుర్తుచేశారు: కిషన్‌రెడ్డి

ఇది నిజాం పాలన నుంచి హైదరాబాద్ విముక్తికి దారితీసిందని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్యం రావడానికి హైదరాబాద్ 1948 సెప్టెంబర్ 17వ తేదీ వరకు ఎలా వేచి ఉండాల్సి వచ్చిందో కూడా ప్రధానమంత్రి మోదీ వివరించారని తెలిపారు. ఈ క్రమంలో హైదరాబాద్ అవశ్యకత గురించి కూడా ప్రధాని మోదీ చెప్పారని అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ మాటలను గుర్తు చేశారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



# జమ్మికుంట పట్టణంలోని స్థానిక సమస్యలు పరిష్కరించాలి.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి.
## -సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్

**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 31/అక్షరం న్యూస్:**

జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మోత్కులగూడెం దుర్గా కాలనీ కాలనీలలో సిపిఎం బృందం ఇంటింటి సర్వే నిర్వహించి పలు సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా పట్టణంలోని స్థానిక సమస్యలు పరిష్కరించడం లేదని దుర్గా కాలనీ లోని డ్రైనేజీ సౌకర్యం సరిగా లేక ఇళ్లలోకి మురుగు నీరు వచ్చి పందులు కుక్కలు, దోమలు వస్తున్నాయని వీటి బారిన పడి కాలనీవాసులు ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలనీలో నీటి నిల్వ ఉండడం వలన అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని మున్సిపల్ అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ ఏరియాలో ఖాళీ స్థలం ఉండడం వల్ల చెట్లు మురికి నీరు చేరి దుర్గంధం మస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏరియాలో నల్ల నీళ్లు కూడా రావడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలన్నింటిని మునిసిపల్ అధికారులు పట్టించుకోని ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, రేషన్ కార్డు లేని పేదలకు తక్షణమే రేషన్ కార్డులు ఇవ్వాలని, నగరంలో రోడ్లు డ్రైనేజీ బాగు చేయాలని అన్నారు.కొంతమంది దగ్గర ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను మళ్లీ వెనక్కి తీసుకోవడం ఏంటి అని మళ్లీ రీసర్వే నిర్వహించి వారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కరెంటు స్తంభాలు చాలా అస్తవ్యస్తంగా ఉన్నాయి. చెట్లు తీగల ఆనుకొని వర్షం వస్తే కరెంట్ షాక్ వచ్చే ప్రమాదాలు ఉన్నాయని వాటిని గుర్తించి విద్యుత్



అధికారులు సమస్యలు పరిష్కరించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ అమలు చేయకపోవడం మంచి పద్ధతి కాదని వెంటనే అర్హులైన మహిళలందరికీ నెలకు 2500 రూపాయలు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా సమస్యలన్నింటిని పట్టించుకోని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్, యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరు కిషోర్, కుమార్, గేరే రాజకుమారి, కన్నం సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యంతరమైన వ్యాఖ్యలను బిజెపి మండల శాఖ తీవ్రంగా ఖండిస్తుంది.




బిజెపి మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 31/అక్షరం న్యూస్:-**

దర్భంగాలో 'ఓటర్ అధికార్ యాత్ర' సందర్భంగా విపక్ష పార్టీల బహిరంగ సభ వేదిక నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయన దివంగత తల్లి హీరాబెన్ మోడీ పై కాంగ్రెస్ నాయకులు చెసినా అనుచిత వ్యాఖ్యల నిరసనగా బీజేపి కేసముద్రం మండలం అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యం ఆధ్వర్యంలో జ్యోతిరావు పులే సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ తేజశ్వి యాదవ్ ల దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలం అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ, దివంగత తల్లిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అభ్యంతరకరమైన అనుచిత వ్యాఖ్యలను బీజేపి కేసముద్రం మండలం శాఖ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరాచారి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన దివంగత తల్లి హీరాబెన్ మోడీ పై ఉపయోగించిన అగౌరవ భాష అత్యంత అనుచితమైనది,ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భారత దేశ మహిళల ప్రజల భావోద్వేగాలను కించపరచే విధంగా దెబ్బతీస్తోందని తీవ్రంగా విమర్శించారు.రాహుల్ గాంధీ, తేజశ్వి యాదవ్ లు దేశ ప్రజలకు మాతృ మూర్తుల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల ఉపాధ్యక్షులు నాగనబోయిన చంద్రకళ, చెలగోల వెంకటేష్,మండల నాయకులు బొల్లోజు వీరన్న, సింగంశెట్టి మధుకర్, పూర్ణకాంట్టి భాస్కర్,మాల్యాల రాములు, వాంకుడోత్ నరేష్, బెజ్జం యాకాంబ్రం, జంగిటి అనిల్, మూడావత్ అశోక్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు పెద్ద కొడుకు గా సమ్మిగౌడ్.

## సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం-బారాస గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ సురేష్
## అనంతరం పీర్యా నాయక్ కుటుంబానికి 1క్వింటా బియ్యం15 కిలోల మంచి నూనె పీపా అందజేత



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 31/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ తండా కి చెందిన గుగులోత్ పీర్యా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా పీర్యా నాయక్ భార్య బిచ్చాలి, కుమారుడు రాము,కుమార్తెలు సుజాత, సునీత,సంగీతల ను పరామర్శించి పీర్యా నాయక్ పవిత్ర ఆత్మకు భగవంతుని సన్నిధిలో శాంతి



చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెపారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం,15 కేజీల మంచి నూనె పీపా అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.ఈ సందర్భంగా బారాస గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ కేసముద్రం మండలం లో ఏ గ్రామం లోనైనా సరే పేద కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం,ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా సుభద్ర మాట్లాడుతూ సమ్మి గౌడ్ ప్రతి పేద ఇంటికి కొడుకుగా ప్రతి బిడ్డకు అన్నగా,ఏది ఆశించకుండా తాను చేస్తున్న సేవలు మరువలేని అని అన్నారు.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట గోపాల వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుగులోత్ హనుమ,వాంకుడోత్ రమేష్,వాంకుడోత్ భీమా నాయక్, వాంకుడోత్ రాజా, పార్వతి,గుగులోత్ రవీందర్,నరేష్,శంకర్, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నీలయ్య ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),ఆగస్టు 31,అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో పూసాల భక్త మార్కండేయ దేవాలయంలో గణపతి నవరాత్రుల సందర్భంగా చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమము జరిగింది. దాదాపు 100 మంది భక్తులు ఈ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్య లో భక్తులు అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్స భాస్కర్, ప్రధాన కార్యదర్శి పేగుడ కిషన్, దేవాలయ క్యాషియర్ నల్ల శంకర్, ఎలగం శ్రీనివాస్, బుర్ర సునీల్, కట్ట గోని అజయ్ గౌడ్,పెగడ శ్రీనివాస్, బూర్ల శ్రీధర్, పేడ శ్యాంసుందర్, జూలూరి శ్రీనివాస్, పెగడ చందు,సంపటం కార్తీక్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# నిమ్స్ దవాఖానలో అక్షరను పరామర్శించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే

**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 31 అక్షరం న్యూస్**

అనారోగ్యం బారిన పడి హైదరాబాద్ లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న పెద్దపల్లి మండలంలోని గుర్రంపల్లి గ్రామానికి చెందిన అడ్లూరి రమేష్ కూతురు అక్షరను ఆదివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యం నింపారు దవాఖాన వైద్యులను కలిసి అక్షరకు మెరుగైన వైద్యం అందించి బాగు చేయాలని సూచించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పి పార్టీపరంగా అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే దాసరి వెంట కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి తదితరులున్నారు



# కన్నుల పండుగగా గణనాథుని హెూమంలో పాల్గొన్న భక్తులు.

## గణేష్ ఉత్సవ కమిటీ సేవలు అభినందనియయి







**మహబూబాబాద్/కేసముద్రం /ఆగస్టు 31/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురం గ్రామం బీసీ కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అర్చకాచార్యులు గుగ్గిళ్ళ అరవిందా చార్యులు గణనాధునికి సేవలో భాగంగా లోకనాయకుడైన ఏకదంతునికి నమస్కారం చేసి ఆరాధిస్తూ దొషాలు తొలగిపోవాలని నవగ్రహాల పూజా ఆంజనేయ,విష్ణు చెక్ర శత్రువు,భూత,ప్రేత వినాశని హెూమం భక్తి శ్రద్దలతో నిష్ఠతో నిర్వహించారు.ఈ హెూమ కార్యక్రమంలో కొనుకోటి ఉమా,మధు సూదన్ రెడ్డి,అంబటి,పూలమ్మ రమేష్,గుగ్గిళ్ళ రాజేశ్వరి,బ్రహ్మచారి,గుగ్గిళ్ళ సుజాత,రాము,బోగోజు స్రవంతి,రజినీకాంత్,నూకల శ్రీలత బ్రహ్మం,కొనకటి రజిత,యాకయ్య,కొనకటి అరుణ,వెంకటరెడ్డి,బానోత్ కవిత,సురేష్,గాడుదల లలిత పుల్లయ్య,గాడుదుల అపర్ణ,మోహనకృష్ణ,సోలాపురం శ్రావణి విజయ్ లు గణేష్ భక్త భక్తాదులు పాల్గొని పూజా కారక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెద్దపల్లి రూరల్ గ్రామాల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలు, అన్నదాన కార్యక్రమాలు



**పెద్దపల్లి రూరల్ (ప్రతినిధి) ఆగస్టు 31 అక్షరం న్యూస్**

పెద్దపల్లి రూరల్ మండలంలోని రాగినేడు, బ్రాహ్మణపల్లి, కనపర్తి,అప్పన్నపేట, బొంపెల్లి, కాసులపల్లి వివిధ గ్రామాలలో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా వేడుకలు ఆధ్యాత్మికంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. రాగినేడు గ్రామాలలో గణేష్ మండపాల వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.వినాయకుని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు, గ్రామస్తులు ఈ అన్నదానంలో పాల్గొని భోజనం చేశారు. ప్రతి మండపంలోనూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు వినాయక మండపాల కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ప్రజలలో ఆధ్యాత్మికతను, ఐకమత్యాన్ని పెంపొందించాయి. భక్తులు గణనాథుని ఆశీస్సులు పొందుతూ ఆనందభరిత వాతావరణంలో వేడుకలు కొనసాగాయి.

# తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమం.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),ఆగస్టు 31,అక్షరం న్యూస్.**



తెలుగు భాషా దినోత్సవ సంధర్భంగా పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి. అబ్దుల్ మతిన్.భాష ప్రాముఖ్యత పై మాట్లాడారు.దేశ భాషలందు తెలుగు లెస్సని, ప్రపంచం లోని కొన్ని దేశాల్లో వారి భాష లకు అధిక ప్రాధాన్యం ఇస్తారని, వారి భాష ను నేర్చుకోవడం అనివార్యంగా చట్టాలున్నాయని తెలిపారు మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్నత చదువులకోసం వస్తున్న విదేశీ విద్యార్థులకు ఆయా రాష్ట్ర భాషలు నేర్చుకునేలా చట్టాల చేయాలని అభిప్రాయ పడ్డారు. ఎం.బి.బి.ఎస్. ఇంజనీరింగ్ లాంటి ఉన్నత చదువులను సైతం తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాష లోకి పుస్తకాలను అనువదించి విద్యార్థులకు బోధించాలని సూచించారు.అప్పుడే భాష ను బతికించుకున్న వారవుతామని అన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- జిల్లా నుంచి జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగాలి
- క్రీడల్లో గెలుపోటములు సహజం
- ఓడినా మరింత పోరాటపటిమతో రాణించాలి
- పోలీస్ కమిషనర్ సునీల్‌దత్
- ముగిసిన అండర్-15 బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేసిన పోలీస్ కమిషనర్, మేయర్

**ఖమ్మం, ఆగస్టు 31 (అక్షరం న్యూస్):**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. యోనెక్స్ సన్ రైజ్ తెలంగాణ స్టేట్ 11వ అండర్- 15 బ్యా-టె-్మంటన్ ఛాంపియన్షిప్‌లో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియంలో గత మూడు రోజులుగా జరుగుతున్న షటిల్ ఛాంపియన్షిప్ ముగింపు పోటీలకు ఆదివారం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుంచి జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపోటమలు సహజమని, ఓడినంత మాత్రాన నిరుత్సాహానికి గురికావద్దన్నారు. మళ్ళీ గెలుపే లక్ష్యంగా గొప్ప పోరాటపటిమతో రాణించి విజయం సాధించాలన్నారు. నేటి ఆధునిక సమాజంలో యువత సెల్‌ఫోన్, డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలు వంటి వ్యసనాలకు బానిసలుగా మారి బంగారం లాంటి తమ భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించి అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఫేస్‌బుక్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి కేవలం చదువుపై మాత్రమే దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని బాగా చదివి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఖమ్మంలో బ్యాట్మెంటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన క్రీడాకారులను పోలీస్ కమిషనర్ అభినందించారు. అనంతరం మరో ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని క్రీడల్లో మంచి ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు సైతం అందిస్తుందని గుర్తు చేశారు. అండర్-15 విన్నర్ చేతన్ శౌర్య రూ. 5 లక్షలు, రన్నర్ ఉడుగుల చరణ్ రూ. 3 లక్షలు,
థర్డ్ ప్లేస్ చిన్మాయిా ఒక లక్ష,
ఫోర్త్ ప్లేస్ హరిషి కేష్ ఒక లక్ష,



గర్ల్స్ విన్నర్ అవున్విక్రమ్ రూ. 5లక్షలు, రన్నర్ అన్య ప్రొద్దటూరు, రూ. 3 లక్షలు, థర్డ్ ప్లేస్ శృతి ఒక లక్ష,
ఫోర్త్ ప్లేస్ లక్ష, అండర్-15 గర్ల్స్ డబుల్స్ విన్నర్ సల్ల అక్షర రూ. 3 లక్షలు, తనిష్క గంజి రూ. 3 లక్షలు, రన్నర్ అన్య రూ. 2 లక్షలు, అనుమోలా సాయివైభవి రూ. 2 లక్షలు, అండర్-15 మిక్స్‌డ్ విన్నర్ కృష్ణ రూ. 3 లక్షలు, శృతి రూ. 3 లక్షలు, రన్నర్ చరణ్ రూ. 2 లక్షలు, తనిష్క రూ. 2 లక్షలు విజేతలుగా నిలిచారు. సర్ధార్ పటేల్ స్టేడియంలో మూడు రోజుల నుండి బాలబాలికలు, వారి తల్లిదండ్రులు, కోచ్‌లు, అఫిషియల్ అంపైర్స్, సాట్ అబ్జర్వర్ మనోజ్, ఛాంపియన్‌షిప్ విజయవంతం చేయటానికి జిల్లా అసోసియేషన్ సభ్యులు ఒకేతాటిపై ఉండి క్రీడాకారులకు ఏమాత్రం లోటులేకుండా చేసినందుకు తల్లిదండ్రులు, ప్లేయర్స్ అందరూ కమిటీ వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్‌రావు సార్ కమిటీ వారికి పూర్తిగా సమన్వయపరిచి ప్రశంసలు పొందారు. అధ్యక్ష, కార్యదర్శులు ఛాంపియన్‌షిప్ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాట్‌మింటన్ భాద్యులు వెంకట్‌రావు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కర్ణాటి వీరభద్రం, సెక్రటరీ చంద్రశేఖర్, సిరిపురపు సుదర్శన్, పాటిబండ్ల యుగంధర్,కమర్తపు,మురళి సత్యనారాయణ, రెఫరీలు, సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లు, సీనియర్ మెంబర్స్, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల



**ఖమ్మం, ఆగస్టు 31 (అక్షరం న్యూస్):**
ఖమ్మం జిల్లా,పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పరిశీలించారు..ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడారు.. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు..ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బీసీ బిల్లు పెడతామని చెప్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ బిల్లు తీసుకొచ్చినప్పటికి బీజేపీ ప్రభుత్వం సహకరించట్లేదని ఆయన విమర్శించారు.శాసనసభ లో ఆనాడు ఉన్న కొన్ని చట్టాలను సవరణ చేసి 42 శాతం బీసీ బిల్లు ఆమోదింపజేయడం హర్షణీయం అని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు..ఈ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,యస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు బోడ్డు బోందయ్య,బి బ్లాక్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,అనంతు నాగేంద్ర బాబు, గోపి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి : కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 31 (అక్షరం న్యూస్):**
ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని భూ సమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారన్నారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజల కోసం భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లా ప్రజలందరూ తమ డివిజన్ పరిధి ప్రకారం సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి భూసమస్యల పరిష్కారానికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున కొత్తగూడెం డివిజన్ భూ సమస్యలకు సంబంధించి కొత్తగూడెం ఆర్డీఓ ఆఫీస్‌లో, భద్రాచలం డివిజన్ భూ సమస్యలు భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీసులో ప్రజలు తమ దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. వేరే ఇతర సమస్యలపై దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్ వర్డ్ సెక్షన్‌లో అందజేసి రసీదు పొందువచ్చని, వారు సంబంధిత అధికారులకు పంపిస్తారన్నారు. నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ప్రజావాణి ఉండదని పేర్కొన్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో నలుగురు మావోయిస్టుల అరెస్ట్

- పలు ఆయుధాలు,పేలుడు పదార్థాలు స్వాధీనం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 31 (అక్షరం న్యూస్):**
చత్తీస్‌గఢ్ రాష్ట్రం,సుక్మా జిల్లాలో ఒక రివార్డు కలిగిన మావోయిస్టుతో సహా నలుగురు మావోయిస్టులను అరెస్టు చేసినట్లు- కేరళ పాల్ పోలీసులు తెలిపారు.ఈ మేరకు ఆదివారం వారు మాట్లాడుతూ నిఘావర్గాలు అందించిన సమాచారం మేరకు కేరళపాల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని సంసట్టి, గోగుండ అటవీప్రాంతంలో డి ఆర్ జి, జిల్లా పోలీసులు, సి ఆర్ పి ఎఫ్ బలగాలు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టినట్లు- ఈ క్రమంలో నలుగురు మావోయిస్టులు పేలుడు పదార్థాలు, ఐఈడిలతో పట్టు-పడ్డట్టు- తెలిపారు. అరెస్టయిన వారిలో రెండు లక్షల రివార్డు కలిగిన గోగుండ పంచాయతీ మిలీషియా కమాండర్ ముచికి దేవా, డి కే ఎం ఎస్ సభ్యుడు ముచికి గుడ్డి, గోగుండ మిలీషియా సభ్యులు సోడి హిడ్మ, సోడి దేవా ఉన్నారు. పట్టు-బడిన వారి వద్ద నుండి దాదాపు 100 కిలోల బరువున్న పేలుడు పదార్థాలు, రెండు బాంబులు, నాలుగు డిటోనేటర్లు, జిలి-టె-న్ స్టిక్స్, 15 మీటర్ల ఎలక్ట్రిక్ వైర్, నాలుగు పెన్సిల్ సెల్స్ స్వాదీన పరుచుకున్నారు.వీటిని భద్రతా బలగాలను హతమార్చేందుకు అటవీప్రాంతంలో అమర్చేందుకు తీసుకు వెలుతున్నట్లు- పట్టు-పడ్డ మావోయిస్టులు తెలిపినట్టు- కేరళపాల్ పోలీసులు వెల్లడించారు.కేరళ పాల్ పోలీసులు పట్టు-బడ్డ మావోయిస్టులపై పేలుడు పదార్థాల చట్టం కేసులు నమోదు చేసి ప్రత్యేక కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు.

# ఉపేంద్ర సినిమా రిపీట్.. బయటపడ్డ నిత్య పెళ్లి కొడుకు బాగోతాలు..



కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర నటించిన 'బుద్ధిమంతుడు' సినిమాలో హీరో పెళ్లి పేరుతో అమ్మాయిలను మోసం చేస్తూ ఉంటాడు. దాదాపు నలుగురు అమ్మాయిల్ని మోసం చేస్తాడు. కొంచెం అటు, ఇటుగా ఇలాంటి స్టోరీనే కన్నడనాట చోటుచేసుకుంది. ఓ నిత్య పెళ్లి కొడుకు యువతుల్ని పెళ్లి చేసుకుని మోసం చేస్తున్నాడు. పెళ్లైన తర్వాత డబ్బు, నగలతో ఉడాయిస్తున్నాడు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. రెండు, మూడు సార్లు జైలుకు వెళ్లి వచ్చినా అతడిలో మార్పు రాలేదు. మళ్లీ అదే దారిలో నడుస్తున్నాడు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే..బెంగళూరు, పట్టెగారపల్లికి చెందిన మిథున్ కుమార్ అమ్మానాన్న లేని అమ్మాయిల్ని మోసం చేయడమే పనిగా పెట్టుకున్నాడు. ఆరేళ్ల క్రితం అతడికి ఓ అమ్మాయితో పరిచయం అయింది. ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఇద్దరూ నాలుగు నెలల పాటు ఎంతో అన్యోన్యంగా ఉన్నారు. సడెన్‌గా ఓ రోజు ఆమె డబ్బులు, నగలతో మిథున్ పారిపోయాడు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. అతడిపై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మిథున్‌ను అరెస్ట్ చేశారు. కొన్ని నెలలు జైల్లో ఉండి బయటకు వచ్చాడు.జైల్లో ఉన్నా అతడిలో మార్పు రాలేదు. రెండో బాధితురాలికి పెళ్లి పేరుతో దగ్గరయ్యాడు. ఆమెను కూడా ఇలాగే మోసం చేశాడు. మూడో బాధితురాలు అతడిపై రేప్ కేసు పెట్టింది. 6 నెలలు జైల్లో ఉండి బయటకు వచ్చాడు. తర్వాత నాలుగో బాధితురాలి వెనకాల పడ్డాడు. ఆమెను నమ్మించి పెళ్లి చేసుకున్నాడు. ఆమె దగ్గరినుండి డబ్బు, నగలు దోచుకెళ్లిపోయాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు మిథున్‌ను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం అతడు జైల్లో చిప్ప కూడు తింటూ ఉన్నాడు.

# మహా అన్న ప్రసాదం అభినందనీయం

-నగర మేయర్ పునుకొల్లు నీరజ
-రాపర్తినగర్ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం
-12 ఏళ్లుగా మట్టి గణపతికి పూజలు
-నేతృత్వం వహిస్తున్న డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్‌కుమార్






**ఖమ్మం, ఆగస్టు 31 (అక్షరం న్యూస్):**
ప్రతి ఏటా ఘనంగా జరిగే గణ?ష్ ఉత్సవాలు ఈసారి కూడా భక్తి శ్రద్దలతో కొనసాగుతున్నాయి. ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ రమణ గుట్ట రోడ్డులో ఏర్పాటు- చేసిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ- ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ అన్నదానం చేయడం ద్వారా ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడమే కాకుండా, గణపతి ఆశీస్సులు పొందుతామని మన ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. అన్నదానం చేస్తే మనసుకు ఎంతో సంతృప్తి కలుగుతుందని, భక్తులు ఉత్సాహంగా వచ్చి అన్న ప్రసాదం స్వీకరించడం సంతోషాన్ని కలగజేస్తుందన్నారు. గణ?ష్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఇటు-వంటి కార్యక్రమాలు భక్తి, సేవా కార్యక్రమాలను ప్రతిబింబిస్తాయన్నారు. అన్ని వర్గాల ప్రజల మధ్య ఐక్యతను, మానవత్వాన్ని పెంచుతాయని తెలిపారు. భక్తులందరూ కార్యక్రమాలలో పాలుపంచుకొని లంబోదారుని అనుగ్రహానికి పాత్రులు అవటం ఆనందంగా ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఇక్కడ 12 ఏళ్లుగా మట్టి విగ్రహం ఏర్పాటు- చేయడం అభినందనీయమన్నారు. ఇందుకు చొరవ చూపుతున్న డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్‌ను మేయర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సాంబశివరావు, హుస్సేన్, డివిజన్ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ బీజేపీ ఎంపీల సాయం..

హైదరాబాద్, ఆగస్టు 31: తెలంగాణ బీజేపీ ఎంపీలు సొంత రాష్ట్రానికి అండగా నిలిచారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద ముంపుతో సతమతమవుతున్న ప్రజలకు తమ వంతు తోడ్పాటునందించారు. రాష్ట్రంలోని బీజేపీకి చెందిన ఆరుగురు ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి ఒక్కొక్కరు రూ. 10 లక్షల చొప్పున కేటాయించారు. ప్రజల కష్టసుఖాల్లో భరోసాగా బిజెపి ఎంపీలు నిలబడ్డారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచదర్ రావు అన్నారు. తెలంగాణలో వరద నష్టం రిలీఫ్ చర్యల్లో భాగంగా బిజెపి ఎంపీల ఉదార సాయం ఉపయోగపడుతుందని చెప్పారు.ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి తక్షణ సహాయం అందించినందుకు రాంచందర్ రావు.. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కష్టాల్లో తోడుగా ఉండటం మా కర్తవ్యం అని ఆయన అన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిన సందర్భంలో, బిజెపి ఎంపీలు తక్షణమే ముందుకు వచ్చి సహాయక చర్యల కోసం నిధులను కేటాయించడం గమనార్హమని రాంచందర్ రావు చెప్పుకొచ్చారు.ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడల్లా %దీజీ% ముందుండి తోడ్పడుతుందని రాంచందర్ రావు పేర్కొన్నారు. 'ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రజా హితం కోసం పనిచేస్తుంది. ప్రజల పక్షాన నిలబడేది బిజెపి మాత్రమే అన్నది మరోసారి రుజువైంది. అని రాంచందర్ రావు అన్నారు. ప్రజల కష్టాల్లో తోడుగా ఉండటం, సహాయక చర్యల్లో పాల్గొనడం భారతీయ జనతా పార్టీ బాధ్యత అని రాంచందర్ రావు చెప్పారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.



# ఈవో నియామకం.. మంత్రి కొండా సురేఖ కార్యాలయం వివరణ

హైదరాబాద్, ఆగస్టు 31: వేములవాడ ఈవోగా రమాదేవిని ఎటువంటి ఒత్తిడులు కానీ, ఎవరి అభీష్టం మేరకు కానీ నియమించ లేదని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కార్యాలయం స్పష్టం చేసింది. వేములవాడ ఈవో నియామకంపై వస్తున్న వార్త కథనాలపై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యాలయం ఆదివారం వివరణ ఇచ్చింది. సదరు ఈవో రమాదేవిని తొలుత హౌసింగ్ డిపార్టుమెంటుకు పంపాలని ఆదేశాలు రాగా.. సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆమోదం తీసుకొని మళ్లీ ఎండోమెంట్ డిపార్టుమెంటులో ఆమెను కొనసాగించాలని మంత్రి కొండా సురేఖ నిర్ణయించారని పేర్కొంది. ఆ క్రమంలో వేములవాడ ఈవోగా రమాదేవిని నియమిస్తూ.. ఉత్తర్వులు ఇవ్వాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారని చెప్పింది.

వేములవాడ ఈవోగా రమాదేవి నియామకం ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ అభీష్టం మేరకు జరిగిందంటూ ఆగస్టు 31వ తేదీన ఆంగ్ల పత్రిక ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ కార్యాలయం స్పందించింది. కాగా ఈ అంశంలో ఎండోమెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సొంత నిర్ణయం ఏ మాత్రం లేదని గుర్తించాలని మీడియా మిత్రులకు తెలంగాణ దేవాదాయ మంత్రి కొండ సురేఖ కార్యాలయం వివరణ ఇచ్చింది. అదీకాక.. ఈ రోజు ఆంగ్ల పత్రికలో వెలువడిన కథనం.. కొంత మేర తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే విధంగా ఉందని అభిప్రాయపడుతూ.. దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం ఈ మేరకు వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్ ప్రమేయం లేదని.. మంత్రి కొండా సురేఖ ఆదేశాలతోనే ఈవోగా రామాదేవి నియామకం జరిగిందని మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది.



# ప్రవక్త బోధనలకు అనుగుణంగా జీవితం గడపాలి : జె ఐ హెచ్

## రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అజాహరుద్దీన్




**ఖమ్మం జిల్లా/ 31 ఆగస్టు / అక్షరం న్యూస్:**
ప్రవక్త మొహమ్మద్( సల్లల్లాహు సల్లం) ప్రవచనాలను అనుసరించి మనిషి వ్యక్తిగత , సామాజిక జీవితాలను చక్కదిద్దుకోవాలని జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ అజాహరుద్దిన్ అన్నారు. జమాఅతె ఇస్లామి హింద్ సెప్టెంబర్ 1 నుండి 15 వరకు మొహమ్మద్ ప్రవక్త (సఅసం) అందరు కోసం ప్రచార ఉద్యమంలో బాగంగా జమాఅతె ఇస్లామి హింద్ ఆదివారం కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనిషి ప్రాపంచిక జీవితం ఒక పరీక్షా వ్యవస్థ ఇక్కడ చేసే ప్రతి పనిని దైవం వద్ద జవాబు చెప్పుకోవాల్సి ఉంది ఎవరైతే ప్రవక్త బోధనలకు అనుగుణంగా జీవిస్తాడో శాశ్వత స్వర్గానికి వాటికి భిన్నంగా జీవించిన వ్యక్తి నరకానికి పాత్రుడవుతాడు అన్నారు. మనిషి ఎల్లప్పుడు దైవనికి భయపడుతూ జీవితం గడిపినపుడే. ఇహపరలోకాల్లో సాఫల్యం పొందుతాడన్నారు. ఈ జీవితం అశాశ్వతమైనదని , అసలు జీవితం పరలోక జీవితమని అక్కడ సాఫల్యమే నిజమైన సాపల్యమన్నారు. ఇహపర లోకాల్లో సుఖశాంతులు సంతృప్తి. సాఫల్యాలు పొందాలంటే మనిషి యొక్క సామాజిక జీవితం, కుటుంబం జీవితం ఆచార వ్యవహరాలు, ప్రవర్తన, ఆర్థిక లావాదేవీలు ప్రతి ఒక్కటి ఖుర్ఆన్ ఆదేశాలు మరియు అంతిమ దైవ ప్రవక్త మొహమ్మద్. (సఅసం) బోధనలకు అనుగుణంగా జీవితం గడపాలన్నారు. ఉత్తమ సమాజం సామాజిక రుగ్మతులను రూపుమామటానికి ఇహ పరలోకాల సాఫల్యం కోసం ప్రవక్త మొహమ్మద్. (సఅసం) బోధనలు ఎంతో దోహదపడతాయని చెప్పారు ఆయన అందరివాడు అని కేవలం ఒక వర్గానికే కాకుండా సమస్త మానవాళికి మార్గదర్శకంగా పంపబడ్డారని అన్నారుఅనంతరం జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ మానవులందరూ ఒకే చోట జీవిన మనుగడ సాగించినప్పుడు ఒకరికొకరు సోదర సోదరీమణులు పరస్పరం గౌరవించుకున్నప్పుడు సమాజంలో శాంతి సామరస్యాలు పెంపొందుతాయన్నారు.పోస్టర్ విడుదల అనంతరం జమాతే ఇస్లామీ హింద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే మొహమ్మద్ ప్రవక్త (సఅసం) అందరు కోసం ప్రచార ఉద్యమం పోస్టర్ ను జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ అజాహరుద్దీన్, రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ విడుదల చేయడం జరిగింది.

ఈ కార్యాక్రమములో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్ , నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్,ఉపాధ్యక్షురాలు సమీనా, సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ , నార్త్ అధ్యక్షురాలు హుస్సేన్ బి , సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం ,వెస్ట్ అధ్యక్షురాలు ఫర్జానా , ఐట రీజినల్ సెక్రెటరీ మొహమ్మద్ ముజీబ్, జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్, యంపీజే జిల్లా అధ్యక్షులు ఖాసిం సభ్యులు షెక్ లతీఫ్ ,అక్బర్ మూసా ,ఖలిల్ అహ్మద్ ఖాన్ , జమీల్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ రహీం, మదార్, సఫ్దర్ ఖాన్, గౌస్, అబ్దుల్ రజాక్, ఫయాజ్.షేక్ హసన్ మియా ,షెక్ ఇలియాస్,షెక్ మలిక్, హాది,షెక్ లతీఫ్ , ఏజాస్, జహిరా , నస్రీన్ , నసీమున్నిసా , ఫైజా ఇరమ్ , రాఫిఖా, ఉమ్మె హబీబా, అఫ్రోజ్, హాజిరా, నూరీ అఫ్ష ,షాజియా, ఫర్జానా, సీమా , సల్మ అఫ్రోజ్, అర్శియ ,నూర్జహన్, షభానా తదితరులు పాల్గొన్నారు




# బాల్య మిత్రుడికి ఘన సన్మానం

**ముదిరాజ్ పోరాట సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కూన మహేందర్..**

**ప్రజాసేవలోనే నా ప్రయాణం..**

**స్నేహితుల కష్ట,సుఖాల్లో పాలు పంచుకుంటా అని భరోసా..**



**కరీంనగర్/ చిగురుమామిడి/ఆగస్టు 31(అక్షరం న్యూస్)**
చిగురుమామిడి మండలం గునుకులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కూనచ్చులపల్లి గ్రామ నివాసి కూన మహేందర్ తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా 2002-2003 సంవత్సర పదవతరగతి మిత్రబృందం ఘనంగా సత్కరించారు. తమ తోటి స్నేహితుడు ఎన్నిక కావడం స్నేహితులందరు సంతోషం వ్యక్తం చేశారు. ఉందని సన్మాన గ్రహిత మహేందర్ మాట్లాడుతూ నేను చేస్తున్న ప్రజాసేవను గుర్తించి,నాపై ఉన్న నమ్మకంతో వ్యవస్థాపకులు నీలం మధు,అధ్యక్షులు మహేశ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.నా స్నేహితులు వారి కుటుంబాలకు ఎప్పటికప్పుడు చేదోడు వాదోడుగా ఉంటూ,కష్ట,సుఖాలలో పాలు పంచుకుంటాననీ భరోసా ఇచ్చారు. ప్రజా సేవలో ఎప్పటికప్పుడు నా వంతు ధర్మబద్ధంగా పాలు పంచుకుంటానని ప్రజాసేవే లక్ష్యం అని మాట ఇచ్చారు.
ఇట్టి కార్యక్రమంలో భాగంగా అందె సురేశ్,అప్పాల కుమార్,కూన రమేశ్,చింతపూల శ్రీకాంత్,సన్నీల్ల మల్లేశ్,పోతరవేణి సంతోష్,బీమర రమేశ్,కొడకండ్ల అరుణ్,గుడికందుల దాసు,మందాడి దశమంతరెడ్డి,గునుకుల శేఖర్ రెడ్డి,జెల్ల వెంకటస్వామి,యండి ఉస్మాన్,బుర్కి అంజి,ఉల్లి రాజు,కల్వల రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస,తదీతరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /31 ఆగస్టు / అక్షరం న్యూస్ :**
జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు %-% భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు.
కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు %-% భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు.కావున జిల్లా ప్రజలందరూ తమ డివిజన్ పరిధి ప్రకారం సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి, భూసమస్యల పరిష్కారానికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ఈ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

## సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/31 ఆగస్టు / అక్షరం న్యూస్:**
క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండపర్తి నరేష్ అన్నారు.
కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో మీడియా లెవెన్,న్యాయవాదుల టీమ్ ఐ.ఎల్.పి.ఏ మధ్య జరిగిన ఫ్రెండ్స్ కప్ క్రికెట్ మ్యాచ్ కు బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మీడియా లెవెన్ జట్టు పై గెలుపొందిన న్యాయవాదుల ఐ.ఎల్.పి.ఏ జట్టుకు ట్రోఫీని అందజేశారు.ఈ సంధర్భంగా సిఐ నరేష్ మాట్లాడుతూ ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని,సమాజహితం కోసం నిరంతరం పని చేసే న్యాయవాదులు,మీడియా ప్రతినిధులు ప్రొఫెషనల్ క్రీడాకారులుగా ఆడటం హర్షించదగ్గ విషయమన్నారు, ఐ.ఎల్.పి. ఏ. జట్టు క్రీడాకారులు ఓపెనింగ్ బ్యాటింగ్ చేసిన రాధాక్రిష్ణ, చిన్నికృష్ణ 58 పరుగులు జోడించడం కట్టుదిట్టమైన బౌలింగ్, ఫీల్డింగ్ చేయడం అభినందనీయమన్నారు.ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ టీం మరియు మీడియా లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐ.ఎల్.పి. ఏ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 162 పరుగులు చేయగా 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మీడియా లెవెన్ జట్టు 123 పరుగులు మాత్రమే చేయగా ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఐ.ఎల్.పి.ఏ) జట్టు 39 పరుగుల తేడాతో గెలుపొందారు.ఈ కార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది యెర్రా కామేష్, న్యాయవాదులు జే.గోపికృష్ణ,సాదిక్ పాషా,మారపాక రమేష్,చిన్ని క్రిష్ణ,దారావత్ రాధాకృష్ణ,వడ్లకొండ హరి, సామంత్, కృష్ణప్రసాద్‌లి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తికోసం గర్భిణీ మహిళ హత్య



## నిందితులను రిమాండ్ కు తరలింపు -హుజురాబాద్ ఇంచార్జ్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ

**కరీంనగర్/జమ్మికుంట రూరల్/ఆగస్టు 31/అక్షరం న్యూస్:**
ఆస్తి కోసమే గర్భిణీ మహిళను హత్య చేసినట్లు హుజురాబాద్ ఇంచార్జ్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ తెలిపారు. జమ్మికుంట రూరల్ పోలీస్ స్టేషన్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామానికి చెందిన ముద్రబోయిన తిరుమల (32) ఏడు నెలల గర్భిణీ మహిళను శుక్రవారం రోజున హత్యకు గురైందని,సమాచారం అందిన వెంటనే రూరల్ సీఐ కె .లక్ష్మీనారాయణ, ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలి భర్త ముద్రబోయిన రాములు కథ చెప్పుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 20 సంవత్సరాల క్రితం కనగర్తి గ్రామానికి చెందిన రేణుకతో వివాహం జరిగిందని, అతనికి ఇద్దరు కుమారులు అభిషేక్(21) బన్నీ తేజ(19) ఉన్నారని, మొదటి భార్య పిల్లలు ఉండగానే రాములు రెండో వివాహం చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన ముద్రబోయిన తిరుమల ను ఏడు సంవత్సరాల క్రితం రెండవ వివాహం చేసుకున్నాడు. ఈ విషయమై తరచూ మొదటి భార్య కుమారులు రెండవ భార్య తిరుమలతో గొడవలు జరుగుతున్నాయి. రాములు కు తన రెండవ భార్యకు పిల్లలు పుట్టడం ఇష్టం లేని రాముకు గర్భవతి అని తెలియగానే ఎలాగైనా ఆమెను అంతమొందించాలని తన మొదటి భార్య కుమారులతో పథకం ప్రకారం ఎవరు లేని సమయంలో తన చిన్న కొడుకును బన్నీ తేజ ను ప్రేరేపించి గొంతు కోసి హత్య చేశారని తెలిపారు. ఆమెకు పిల్లలు పుడితే ఆస్తి తమకు దక్కకుండా పోతుందనే ఉద్దేశంతో పథకం ప్రకారం ఆమె గొంతు కోసి హత్య చేసినట్లు ఏసిపి శ్రీనివాస్ జీ వెల్లడించారు. హత్య జరిగిన 24 గంటల లోపు హత్య కేసును చాకచక్యంగా వ్యవహరించి పారిపోతున్న నలుగురు నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించిన రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ క్రాంతి కుమార్, లను కరీంనగర్ సిపి గౌస్ అలం, అభినందించారని తెలిపారు. ఈ సమావేశంలో జమ్మికుంట రూరల్, పట్టణ సిఐలు లక్ష్మీనారాయణ రామకృష్ణ గౌడ్, హైదరాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్, వినక సైదాపూర్ ఎస్ఐలు ఏ తిరుపతి సిహెచ్ తిరుపతి పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో ఘనంగా కుంకుమ పూజ



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 31(అక్షరం న్యూస్)**

గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా గూడెం గ్రామంలో అభయాంజనేయ దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా భక్తులు అధికంగా పాల్గొని గౌరీ దేవి పూజలు నిర్వహించారు పూజ పూర్తయిన తర్వాత తీర్థప్రసాదములు స్వీకరించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిట్ల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ఉష్క మల్ల చంద్రమౌళి బండారి రాములు బండారి సుధాకర్ ఉష్క మల్ల ప్రకాష్ తోట రవీందర్ రేవెల్లి సదానందం చాగంటి సమ్మయ్య ఆషాడం రాకేష్ ఇటికాల అబుల్ ఉప్పు మల్లేష్ చిలుకూరి ఐలయ్య ఇటికాల కుశలయ్య తోపాటు ఇటికాల చంద్రయ్య ఇటికాల ప్రవీణ్ మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు

# ఎన్టిపిసి రామగుండంలో గుర్తింపు యూనియన్ ఎన్నికల కోలాహలం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండంలో గుర్తింపు యూనియన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో యూనియన్లు అప్రమత్తమయ్యాయి. ఈనెల 25న ఎన్నికలు జరుగుతాయి ఈ ఎన్నికల నిర్వహణకు గాను ఎన్నికల అధికారిగా విజయ్ కుమార్ సిగ్ధర్ నియమించారు. ఈ మేరకు ఎన్నికల అధికారి విజయ్ కుమార్ ఎన్నికల నిర్వహణకు గాను నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంది. నామినేషన్ల గడువు ఉపసంహరణ తదితర వివరాలతో కూడిన ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే జారీ చేసే ఆకాశం ఉంది. ప్రస్తుతం ఎన్టీపీసీలో మూడు యూనియన్లు పోటీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం అధికారుల్లో ఉన్న గుర్తింపు యూనియన్ ఐ ఎన్ టి యు సి తో పాటు బి ఎం ఎస్, సి ఐ టి యు పోటీలో పాల్గొనడానికి తన సభ్యత్వ వివరాలను యాజమాన్యానికి అందజేస్తుంది. బి ఎం ఎస్ సి ఐ టి యు కలిసి పోటీ చేసే అవకాశాలు లేవు. గత ఎన్నికల్లో హెచ్ఎంఎస్ కూడా పోటీలో నిలిచింది అయితే ఈసారి ఉద్యోగుల సంఖ్య బాగా తగ్గిపోవడంతో అన్ని యూనియన్లకు సభ్యులు తగ్గిపోయారు. ప్రతి నెల ఉద్యోగుల సంఖ్య రిటర్మెంట్ తో తగ్గిపోవడంతో ఈసారి 300 పైచిలుకు కు ఓట్లు మాత్రమే ఉన్నాయి. దీంతో గతంలో మాదిరిగా పెద్ద ఎత్తున గ్రూప్ సమావేశాలు యూనియన్లు మారడాలు ఉండే అవకాశం లేదు. అయితే ప్రస్తుతం ఐఎన్టియుసి సిఐటియు బి ఎం ఎస్ తమ జెండాలను టౌన్ షిప్ రింగ్ రోడ్ వద్ద ఏర్పాటు చేశారు. అయితే ఇప్పటికే ముఖ్యమైన నాయకులు అంతర్గత సమావేశం నిర్వహిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులను ఎలా ఆకట్టుకోవాలో అనే అంశంపై చర్చిస్తున్నారు. జాతీయ ద్వైపాక్షిక కమిటీలో రెండు సభ్యులు కలిగిన రామగుండం గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఈసారి భారీ మెజార్టీ ఏ యూనియన్ కు వచ్చే అవకాశం లేదు.


## గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు



## నిర్వహించి సంజీవరెడ్డి,అల్లం నాగేశ్వర్ రావు

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 31/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని సందర్శించి గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి.కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,పోలేపాక నాగరాజు,టిపిపిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, మార్కండేయ జిల్లా గుడి చైర్మన్ వీరన్న, సిద్ధార్థ,మెతుకు భాస్కర్,సామల నరసయ్య, లక్ష్మీనారాయణ, మామిడాల శ్రీనివాస్, కుమార్, సామల వెంకటేశ్వర్లు,బతుల వెంకన్న,సామల ఉపేందర్,పరమకుషం శ్రీహరి, తదితరులు ఉన్నారు.



## కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగస్టు 31 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో గల ఆది గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి మండపంలో కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి గణపతి సన్నిధిలో కుంకుమార్చన లో పాల్గొన్నారు.అనంతరం మండప

# ఓదెలలో ప్లాస్టిక్ రహిత అన్నదాన కార్యక్రమం





**ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 31(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం ఘనంగా ప్లాస్టిక్ రహిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో గణేష్ మండప సభ్యులు మేర్గు నాగరాజు, ఎలుగం అనిల్, మెరుగు సారంగం, క్యాతం హరికృష్ణ, క్యాతం విజయసారధి, కర్ణాకర్, యోగి రాహుల్, బైరి సాయి, శివ, పవన్ తదితరులు పాల్గొని సేవా భావాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ప్రత్యేకత ఏమిటంటే, అన్నప్రసాదం వితరణలో పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించారు. ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్ల స్థానంలో పేపర్ గ్లాసులు, ప్లేట్లు మాత్రమే వినియోగించి పర్యావరణ హితమైన ప్రయత్నం చేపట్టడం విశేషం. ఇలాంటి కార్యక్రమం మొట్టమొదటిసారిగా ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించడం స్థానికులకు సంతోషాన్ని కలిగించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సింగం శంకర్, నరసింహులు మాట్లాడుతూ,, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం సమాజం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం అత్యంత అవసరం. ఈ ప్రయత్నం భవిష్యత్తులో మరింత విస్తరించాలి. అన్నదానం అన్నది మహాదానం, దీనిని ఆరోగ్యకరమైన విధానంలో నిర్వహించడం నిర్వాహకుల నిజమైన సేవాభావాన్ని ప్రతిబింబిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ కార్యదర్శి భీష్మాచారి, ఓదెల మండల అధ్యక్షులు వేణు, మల్లేశం, క్యాతం వెంకటేష్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఒక స్పష్టమైన సందేశం చేరింది. దేవాలయాల్లో మాత్రమే కాకుండా ప్రతి సామూహిక కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధం పాటించాలి. అప్పుడు మాత్రమే సమాజం ఆరోగ్యవంతమైన మార్గంలో ముందుకు సాగుతుంది అని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం మా అందరికీ ఒక కొత్త ఆరంభం. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానుకోవడమే మా లక్ష్యం. దేవాలయం ఒక పవిత్ర స్థలం, ఇక్కడి నుంచి ప్రారంభమైన ప్లాస్టిక్ రహిత కార్యక్రమం భవిష్యత్తులో గ్రామాల్లో, పట్టణాల్లో పెద్ద ఎత్తున జరుగాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.

## లిగోదావరిఖని పట్టణంలో బైక్ పై తిరుగుతూ గణేష్ మండపాలు సందర్శించిన ఏసిపి రమేష్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి బైక్ పై తిరుగుతూ గణేష్ మండపాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లు, మండప నిర్వాహకులు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు.

వినాయక చవితి వేడుకల, నవరాత్రులు అనంతరం శోభయాత్ర, నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలను కాపాడటమే ఈ సందర్శన ముఖ్య ఉద్దేశ్యం అని ఏసీపీ గారు అన్నారు. మండప నిర్వాహకులతో మాట్లాడిమండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ఇతర జాగ్రత్తల గురించి తెలుసుకొని, ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీసు వారికి సహకరించాలని పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ఏసీపీ మండప నిర్వాహకులకు సూచించారు.ఏసీపీ గారి తో పాటు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఆటో డ్రైవర్..



**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 31(అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం పోలంపల్లికి చెందిన కనకం రాజేందర్ అనే వ్యక్తి వృత్తిరిత్యా ఆటో నడుపుతూ జీవిస్తుండగా ఆదివారం ఓ ప్రయాణికురాలు మరిచిపోయిన వస్తువును తిరిగిచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. కరీంనగర్ పట్టణానికి చెందిన ఓ ముస్లిం మహిళ తన కుటుంబ సభ్యుల ఆసుపత్రి చికిత్సకై బంగారాన్ని తాకట్టు పెట్టేందుకు వెళ్తూ గీతాభవన్ నుండి రాజేందర్ ఆటోలో ప్రయాణించి దిగిపోయింది. కొంత సేపటికి చూసుకోగా బ్యాగ్ కనిపించకపోవడంతో అందులో 4తులాల బంగారం,నగదు ఉండగా మహిళతో పాటు ఆమె కుటుంబ సభ్యులు ఆందోళనతో తీవ్ర మనోవేదనకు గురైయ్యారు. మహిళను దింపి తిరిగి వెళ్ళే క్రమంలో ఆటోలో బ్యాగ్‌ను గమనించిన రాజేందర్ మహిళ దిగిన ప్రదేశానికి తిరిగి చేరుకుని బ్యాగ్‌ను ఆమెకు అందజేయడంతో మహిళ కుటుంబం ఆనందాన్ని వ్యక్తం చేయగా నిజాయితీ అంటే ఇదేనని ప్రస్తుత సమాజంలో ఇలాంటి నిజాయితీ గల వ్యక్తులుండటం గర్వకారణమంటూ పొగడ్తలతో పలువురు రాజేందర్ ను అభినందించారు.

# నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వినాయక నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని






**వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 31: వినాయక నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో జరిగేటట్లు పోలీసులు చూడాలని, వినాయక మండపాల నిర్వహకులు ఇతరులకు ఇబ్బందులు కలుగకుండ వ్యవహరించేటట్లు చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్న విషయాన్ని గమనించాలని వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. రఘునాథపల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయంను డీసీపీ ఆదివారం సందర్శించగా, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి ఆయనకు పూల మొక్కను అం దించించారు. ఈ సందర్భంగా కార్యాలయం పరిసరాలను, సిబ్బంది పని తీరు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశాడా . అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు అప్రమత్తంగా ఉండాల్సిన అవశ్వరత గురించి వివరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేటట్లు వారిని చైతన్యపర్చుడానికి కృషి చేయాలని. యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేటట్లు పలు అవగాహన కార్యక్రమాలను పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్లకు వచ్చే పిర్యాదుదారుల పట్ల పోలీసులు మర్యాదగా ఉండాలని, వారికి పోలీసుల పట్ల పూర్తి నమ్మకం కలిగించేలా వ్యవహరించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనాపూర్ ఏసిపి భీమ్ శర్మ. రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, రఘునాదపల్లి, లింగాలఘణపురం, చిలుపూరు ఎస్ఐలు డి.నరేష్, శ్రావణ్ కుమార్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# గణనాధుని ఆశీస్సులతో అంత సుభిక్షంగా ఉండాలి




## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/31 ఆగస్టు/ అక్షరం న్యూస్:**
కొత్తగూడెం నియోజకవర్గం , పాల్వంచ లోని గొల్లగూడెం, సుజాతనగర్ లోని హరిజనవాడ ప్రాంతాల్లో కొలువై పూజలు అందుకుంటున్న గణనాధులను దర్శించుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిస్తే కోరిన కోరిక నెరవేరుస్తారని, విఘ్నేశ్వరుడు తమ తల్లిదండ్రులే మొదటి గురువుగా భావించి లోకాలకే ఘన అధ్యక్షుడు అయ్యాడని, అది మనం మరవకూడదని, తెలిపారు. ప్రజలందరిపై ఆయన ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందచేత

## బాలాజీ సూపర్ మార్కెట్ లక్కీ డ్రా

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్- 31(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండల కేంద్రం లోశ్రీ బాలాజీ సూపర్ మార్కెట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా లో పదిమంది , విజేతలకు బహుమతులను స్థానిక నాయకులతో కలసి అందచేశారుమొదటి బహుమతి 30 గ్రామ్స్ సిల్వర్ విగ్రహం అనవేణి రాజు ముస్తాబాద్ రెండవ బహుమతి ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్, ఎల్లం చిప్పలపల్లి,మూడవ బహుమతి డిన్నర్ సెట్ దుద్దేదా స్వామి, నాలుగవ బహుమతి గుండవేణి ఆంజనేయులు ముస్తాబాద్, అయిదవ బహుమతి సెస్ డైరెక్టర్ అంజి రెడ్డి మొఖ్యయిపల్లి, ఆరవ బహుమతి పప్పు పోతుగల్, ఏడవ బహుమతి పర్శరాములు గ్రామీణ బ్యాంకు ముస్తాబాద్, ఎనిమిదవ బహుమతి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ 2006-08 బ్యాచ్ ముస్తాబాద్, పదవ బహుమతి,హరిత బంధనకల్ గెలుపొందారు. ఈ సందర్భంగా సూపర్ మార్కెట్ నిర్వాహకులు మాట్లాడుతూ సరాసమైన ధరలకు సరుకులు అందచేస్తూ వినియోగ దారు లకు నాణ్యమైన సరుకులు అందచేయడం మా లక్ష్యం అని తెలిపారు ఈ కార్యక్రమంకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శ్రీ బాలాజీ సూపర్ మార్కెట్ యాజమాన్యం తరపున పేరు పేరున ప్రత్యేక ధన్యవాదలు తెలియచేసారుఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఏ ఎంసీ



చైర్మన్ తలారి రాణి నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజి రెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు అనిత మాజీ ఎంపిటిసి లు గజ్జలరాజు గుండెల్లి శ్రీను మండల ఉపాధ్యక్షులు కొమరయ్య యూత్ అధ్యక్షులు రంజాన్ నరేష్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు శీలం ప్రశాంత్ ఎన్ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ భాను ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోవర్ధన్ గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు దొనకుల కొండయ్య కొప్పు రమేష్ మామిండ్ల శ్రీకాంత్ మామిళ్ళ ఆంజనేయులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజన్నల సంఘం యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద పూజలో పాల్గొన్న సంధ్యారాణి




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజన్నల సంఘం రాజన్న యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని మండపం వద్ద ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెతో పాటు బిజెపి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సంధ్యారాణి ని రాజన్నల సంఘం యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం విఘ్నేశ్వరుని వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరకొండ అపర్ణ, బిజెపి మాజీ లక్ష్మీనగర్ అధ్యక్షులు కోడూరు రమేష్, బిజెపి 48వ డివిజన్ అధ్యక్షులు మేరుగు శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు అందె రాజ్ కుమార్ చారి, అమ్మ ఎల్లయ్య పాల్గొన్నారు.సంఘం తరపున ప్రధాన కార్యదర్శి మేరుగు రాజమల్లు, గౌరవ అధ్యక్షులు మొగిళి కడియాల జంపయ్య, డైరెక్టర్లు మొగిళి కడియాల సంపత్, జక్కుల అమ్మ రాజు, మొగిళి గరం అంజయ్య, ముఖ్య సలహాదారులు గాదె జంపయ్య, మొగిళి ఓంకార్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవుల మల్లయ్య, చిన్న మొగిలి సమ్మయ్య, మేరుగు శ్యామ్ రాజ్, జక్కుల రమేష్, గాదె సంపత్, గాదె కిరణ్, మొగిలి కర్రోళ్ల అంజయ్య, జక్కుల శ్యామ్ రాజ్ రీక్కి, జక్కుల సన్నాసి శివ, జక్కుల విద్యాసాగర్, జక్కుల కరకపల్లి శివ, మొగిలి నితిన్, మొగిలి అనిల్, మేరుగు శేఖర్, జక్కుల లోకేష్, మొగిలి సాయిరాం, నేర్సుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి గ్రామ శివారులో ఓపెన్ జిమ్ నిర్మాణ పనులు ప్రారంభం..




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ మేడిపల్లి లో సింగరేణి సి ఎస్ ఆర్ నిధుల నుండి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆదివారం మేడిపల్లి రైతు వేదిక ప్రక్కన డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేశారు అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గెలిచిన నుండి ఇప్పటివరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రామగుండం నియోజకవర్గంను సుందరవదనంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని ఆలోచన చేసి గౌరవ ఎమ్మెల్యే గారు సింగరేణి అధికారులతో మాట్లాడి ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం కృషి చేశారని మేడిపల్లి యువత ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క ఓపెన్ జిమ్ ను ఉపయోగించుకోవలని మల్లేష్ సూచించారు. ప్రతి రోజు వ్యాయామం చేయడం వలన శారీరకంగా మానసికంగా ఆరోగ్యవంతంగా ఉత్సాహంగా ఉంటామని మల్లేష్ తెలిపారు మా మేడిపల్లి గ్రామానికి ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం కృషి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, సింగరేణి అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్,రవికంటీ నాగరాజు,గడ్డం మణికంఠ,గొల్లపల్లి సత్యం, తౌటం మారుతి,పందిరి శరత్, దోనిరి సతీష్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన



**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగస్టు 31 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో గుడివాడ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం వినాయకునికి విశేష పూజలతో పాటు మహిళలు ఆధ్వర్యంలో పెద్దఎత్తున కుంకుమార్చన మహోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ బొజ్జ గణపయ్యను వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యోగం విరమణ అభినందన సమావేశం



**చొప్పదండి /కరీంనగర్, ఆగస్టు 31 (అక్షరం న్యూస్)**
స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండిలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ ఇనుగుర్తి సత్యనారాయణ ఉద్యోగ విరమణ అభినందన సమావేశం నిర్వహిచారు.
ఈ సమావేశానికి ఎంఈఓ పి. మోహన్, నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య,కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సత్యనారాయణ సేవలు అభినందనీయం అని వారు క్రమశిక్షణ, కష్టపడే మనస్తత్వం, సహనం వల్లనే ఇంతటి ఘనతను సాధించి అందరి అభిమానాన్ని చూరగొన్నారని కొని యాడారు. సాంబయ్య మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్ల ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని వృత్తిపట్ల అంకితభావంతో కృషిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థుల హృదయాలలో చిరస్థాయిగా నిలచిపోతారని అన్నారు. పద్మాకర్ రెడ్డి ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని వీరి మార్గ నిర్దేశనం నేటి తరానికి ఎంతైనా అవసరమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు సత్యనారాయణ గారు ఎనలేని సేవలు అందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని సత్యనారాయణ ని ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ రచయితల సంఘం కాళోజీ పురస్కారం




**కరీంనగర్,ఆగస్టు 31 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రచయితల సంఘం గత తొమ్మిదేళ్లుగా ప్రధానం చేస్తున్న కాళోజీ నారాయణరావు పురస్కారాన్ని 2024 -2025 లకు గాను మొగిలి స్వామి రాజ్,పప్పుల రాజిరెడ్డిలను ఎంపిక చేసినట్లు తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పురస్కారాన్ని 2024 కు గాను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాసి అభ్యుదయ కవి మొగిలి స్వామిరాజ్ ని ఎంపిక చేయడం జరిగిందని,వీరు అభ్యుదయ సాహిత్య సృజన చేస్తూ సమకాలిన సామాజిక అంశాలపై విరివిగా కవితలు రాశారు. నిశ్శబ్ద రహస్యాలు, నిప్పు కణికలు వంటి కవితా సంపుటాలు వెలువరించారు. 2025 కు గాను ఉమ్మడి మెదక్ జిల్లా వాసి పద్యకవి పప్పుల రాజిరెడ్డి గారిని ఎంపిక చేయడం జరిగిందని,సిద్దిపేట జిల్లా సాహిత్య చరిత్రతో పాటు వరద గూడు, ఆనవాలు ,గంగాళం ,పద్య నీరాజనం లాంటి ఆలోచనాత్మకమైన రచనలు మానవ జీవన విలువలపై కవిత్వం రాశారని, కాళోజీ పేరిట ఇస్తున్న ఈ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషమని గ్రహీతలు తెలిపారు. పురస్కార ప్రధానోత్సవ వివరాలు త్వరలో తెలుపుతామని కొత్త అనిల్ కుమార్ చెప్పారు.ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలకు జిల్లా కార్యవర్గ సభ్యులు దొమ్మాటి శంకర్ ప్రసాద్, కాండూరి వేంకటేశ్వర్లు,నీలగిరి అనిత,కలకుంట జలజ, దెబ్బట రాజా రామ్ మోహన్ శర్మ, గంగుల శ్రీకర్,స్తంభంకాడి గంగాధర్ కరీంనగర్ కవులు సాహితీ వేత్తలు అభినందనలు తెలిపారు.




# ఎఫ్‌డీ చేయాలనుకునే వారికి షాక్.. త్వరలో వడ్డీ రేట్ల తగ్గింపు?




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల వరుసగా మూడోసారి రెపో రేటును తగ్గించింది. ఈసారి 50 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో రెపో రేటు 5.5 శాతానికి కి చేరుకుంది. ఈ వార్త ఎఫ్‌డీ పెట్టుబడిదారులకు షాక్ ఇచ్చిందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి స్థిరమైన ఆదాయం కోసం మీ డబ్బును ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టాలని ప్లాన్ చేస్తుంటే వడ్డీ రేట్లు బ్యాంకులు తగ్గించే ముందు వీలైనంత త్వరగా పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు. ఆర్‌బీఐ రేటు తగ్గింపు తర్వాత బ్యాంకులు సాధారణంగా తమ డిపాజిట్, రుణ రేట్లను సవరిస్తాయి. ఈ చర్యలు వెంటనే తీసుకోవు. కొన్ని రోజుల సమయం తర్వాత పెంచుతాయి. ఫిబ్రవరి-ఏప్రిల్ నెలల్లో జరిగిన రెండు ద్రవ్య విధాన సమీక్షలలో ఆర్‌బీఐ ఇప్పటికే రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీని తర్వాత బ్యాంకులు కూడా తమ డిపాజిట్, రుణ వడ్డీ రేట్లను తగ్గించాయి. అయితే అనేక అగ్ర బ్యాంకులు ఇప్పటికీ 6.5 శాతం నుంచి 7.25 శాతం వరకు ఎక్కువ కాలపరిమితి (5 సంవత్సరాల కంటే ఎక్కువ) ఎఫ్‌డీ రేట్లను అందిస్తున్నాయి. కానీ ఈ స్థాయి రేటు ఎక్కువ కాలం ఉండదని, ఆర్‌బీఐ నిర్ణయం మేరకు త్వరలో బ్యాంకులు వడ్డీ రేట్ల తగ్గింపు నిర్ణయాన్ని తీసుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పెట్టుబడిదారులు ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తుంటే లేదా త్వరలో మెచ్యూర్ అవుతున్న ఎఫ్‌డీ కలిగి ఉంటే రాబోయే కొన్ని సంవత్సరాల పాటు అధిక రేటుకు మీ డబ్బును లాక్ చేసుకోవడానికి 2025లో ఇదే మీకు చివరి అవకాశమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న బ్యాంక్ ఇప్పటికీ 3 నుండి 5 సంవత్సరాల కాలపరిమితికి 7 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఆఫర్ చేస్తుంటే మీ నిధులలో కొంత భాగాన్ని ఆ రేటుకు పెట్టుబడి పెట్టడానికి పరిగణించాలని సూచిస్తున్నారు. పెట్టుబడిదారులు కొంత ఫ్లెక్సిబిలిటీని కొనసాగించడానికి మీ ఎఫ్‌డీలను వేర్వేరు మెచ్యూరిటీలతో (1, 2, 3, లేదా 5 సంవత్సరాలు) భాగాలుగా విభజించాలని నిపుణులు చెబుతున్నారు. ఈ విధంగా భవిష్యత్తులో రేట్లు మళ్లీ పెరిగితే, మీరు మొత్తం డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయకుండా కొంత భాగాన్ని మెరుగైన రేట్లకు తిరిగి పెట్టుబడి పెట్టవచ్చని స్పష్టం చేస్తున్నారు. సీనియర్ సిటిజన్లు ఎఫ్‌డీలపై అదనంగా 0.50% పొందుతారు. అలాగే ఆర్బీఐ ఇటీవల ఆశ్చర్యకరంగా నగదు నిల్వ నిష్పత్తి (సీఆర్ఆర్)లో 50 బీపీఎస్ కోత ప్రకటించింది. డిసెంబర్ 2024లో కూడా ఆర్‌బీఐ సీఆర్ఆర్‌ను 50 బీపీఎస్‌ను తగ్గించి 4 శాతానికి తగ్గించింది. సీఆర్ఆర్ తగ్గింపు ప్రయోజనాన్ని పొందడానికి 3 నెలల నుంచి 3 సంవత్సరాల కాలపరిమితి గల బాండ్ పథకాలలో పెట్టుబడి పెట్టాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. సెప్టెంబర్ 2025 నుంచి ప్రారంభమయ్యే విధంగా ఆర్‌బీఐ సీఆర్ఆర్‌లో 100 బేసిస్ పాయింట్లు తగ్గించి ఒక్కొక్కటి 25 బేసిస్ పాయింట్ల చొప్పున నాలుగు విడతలుగా 3 శాతానికి తగ్గింపును ప్రకటించింది.

## ఐపీఓల బాట పడుతున్న కంపెనీలు.. నిధుల సమీకరణే ప్రధాన లక్ష్యం




ఇటీవల కాలంలో చాలా భారత కంపెనీలు తమ వ్యాపార విస్తరణ చేపట్టాలని కోరుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో నిధుల సమీకరణకు ఐపీఓ (ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్) మాత్రమే మంచి నిర్ణయమని భావిస్తున్నారు. ఐపీఓ ద్వారా నిధుల సమీకరణకు సెబీ (ఎస్ఈబీఐ)కు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఓ బాట పట్టే కంపెనీల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇటీవల ఐపీఓలకు వెళ్లే కంపెనీల సంఖ్య కొద్దిగా మందగించింది. ఈ నేపథ్యంలో ఆరు సంస్థలు రూ. 20,000 కోట్ల వరకు సమీకరించడానికి అనుమతించిన తర్వాత ఐపీఓ మార్కెట్‌కు మార్కెట్ నియంత్రణ సంస్థ నుంచి బూస్టర్ డోస్ లభించింది. ఇందులో హెచ్‌డీబీ ఫైనాన్షియల్ (రూ. 12,500 కోట్లు), డోర్ఫ్ కేటల్ కెమ్స్ (రూ. 5,000 కోట్లు), విక్రమ్ సోలార్ (రూ. 1,500 కోట్లు)తో పాటు మరో మూడు కంపెనీలు ఉన్నాయి. ఈ అనుమతులతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నుంచి అనుమతి పొందిన 72 కంపెనీల ఐపీఓల నిధుల సమీకరణ రూ. 1.4 లక్షల కోట్లకు చేరుకుందని ఇటీవల వెల్లడైన డేటా ప్రకారం తెలుస్తోంది. అలాగే మరో 68 కంపెనీలు రూ. 95,000 కోట్ల వరకు సేకరించడానికి సెబీ ఆమోదం కోసం వేచి ఉన్నాయి. మొత్తం మీద 140 సంస్థలు రూ. 2.35 లక్షల కోట్ల వరకు సేకరించవచ్చు. మార్చి, ఏప్రిల్ నెలల్లో కొంత ప్రశాంతత కనిపించిన తర్వాత మే నెలలో %ఖూ% కార్యకలాపాలు కొంత ఊపందుకున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. దీనివల్ల కంపెనీలు మరిన్ని ఇష్యూలతో ముందుకు రావడానికి విశ్వాసం కలిగిందని స్పష్టం చేస్తున్నారు. ఇటీవల జాబితాలో కొన్ని ప్రముఖ కంపెనీలు ఉండడం విశేషం. ఏథర్ ఎనర్జీ, ఏజిస్ వోపాక్ టెర్మినల్స్, స్కాస్ బెంగళూరు, స్కోడా ట్యూబ్స్ వంటి కంపెనీలు ఇష్యూ సైజులను 15-30 శాతం తగ్గించుకున్నాయి. అయితే ఆయా కంపెనీ లిస్టింగ్ లాభాలు కూడా అద్భుతంగా లేవు. ఉదాహరణకు ఏథర్ ఎనర్జీ లిస్టింగ్‌లో 2.18 శాతం ఎక్కువగా లిస్టింగ్ చేయగా, ఏజిస్ వోపాక్, స్కాస్ బెంగళూరు రెండూ 6 శాతం తగ్గింపుతో లిస్టింగ్ చేశాయి. స్కోడా ట్యూబ్స్ ఫ్లాట్‌గా లిస్టింగ్ చేసింది. అలాగే వీటి పనితీరు 2025 ఆర్థిక సంవత్సరంలో లో కనిపించిన 30 శాతం బేసి లిస్టింగ్ లాభాలకు చాలా దూరంగా ఉంది. మార్కెట్‌ను స్థిరీకరించడంతో పాటు దేశీయ, విదేశీ పెట్టుబడిదారుల నుంచి వచ్చే పెట్టుబడులను గ్రహించడంలో ఐపీఓ సరఫరా ముఖ్యమైన పాత్ర పోషించిందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో పేలవమైన పనితీరును దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌కు ఏదో ఒక రకమైన ఉత్ప్రేరకం అవసరమని వివరిస్తున్నారు. ముఖ్యంగా పెట్టుబడిదారులలో పెట్టుబడులపై ఉత్సాహం కొరవడిందని, చాలా ఐపీఓల్లో పెట్టుబడి కూడా లివరేజ్ ద్వారా జరుగుతుంది కాబట్టి ఖర్చు ప్రయోజనం పెట్టుబడిదారుడిలోనే ఉండాలని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## స్టన్నింగ్ ఫీచర్స్‌తో ఆ హ్యుందాయ్ కారు నయా వెర్షన్.. ధర ఎంతో తెలిస్తే షాక్




భారతదేశంలో హ్యుందాయ్ కార్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. మధ్యతరగతి వారు భరించే ధరలతో కార్లను రిలీజ్ చేయడంతో పాటు అధునాతన ఫీచర్లతో వచ్చే హ్యుందాయ్ కార్లను ఇష్టపడని వారు ఉండు. ఈ నేపథ్యంలో హ్యుందాయ్ తాజాగా వెర్నా సెడాన్ మోడల్‌లో ఎస్ఎక్స్ ప్లస్ వేరియంట్‌ను రిలీజ్ చేసింది. హ్యుందాయ్ కొత్తగా రిలీజ్ చేసిన కారు గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. హ్యుందాయ్ కొత్త ఎస్ఎక్స్ ప్లస్ వేరియంట్ రిలీజ్ చేయడం ద్వారా వెర్నా సెడాన్ శ్రేణిని విస్తరించిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కొత్త వేరియంట్ ధర రూ. 13.79 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. ఈ కారు 115 హెచ్‌పీ, 144 ఎన్ఎం టార్క్ ను ఉత్పత్తి చేసే 1.5 లీటర్ పెట్రోల్ మోటారుతో మాత్రమే అందుబాటులో ఉంటుంది. ట్రాన్స్మిషన్ ఎంపికలలో ఎంటీ, ఐవీటీ రెండూ ఉన్నాయి. ఐవీటీ వెర్షన్ ధర రూ. 15.04 లక్షల వరకు ఉంటుంది. వెర్నా ఎస్ఎక్స్ం కారులో వెంటిలేటెడ్, హీటెడ్ ఫ్రంట్ సీట్లు, లెథరెట్ అలరీ, 8-స్పీకర్ బోస్ సౌండ్ సిస్టమ్, ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్లు ఉన్నాయి. ఎక్స్‌టీరియర్ విషయానికి వస్తే ఎల్ఈడీ హెడ్ ల్యాంప్లు ఆకట్టుకుంటున్నాయి. ఎస్ఎక్స్ ప్లస్ ట్రిమ్ ఇంటీరియర్‌లో 8.0-అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, డిజిటల్ డ్రైవర్ డిస్ప్లే వంటి లక్షణాలు ఆకట్టుకుంటాయి. ఈ సిస్టమ్ వైర్లెస్ ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోలకు సపోర్ట్ చేస్తుంది. మైలేజ్ విషయానికి మాన్యువల్ వేరియంట్ 18.6 కిలోమీటర్లు మైలేజ్ ఇస్తుంది. అయితే ఐవీటీ వేరియంట్ 19.6 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. కొత్త వెర్నా వేరియంట్‌తో పాటు హ్యుందాయ్ వైర్డ్-టు-వైర్లెస్ అడాప్టర్ అనే కొత్త యాక్సెసరీని కూడా విడుదల చేసింది. ఈ అడాప్టర్ ధర రూ. 4,500. అలాగే వెర్నా, గ్రాండ్ ఐ10 నియోస్, ఎకర్, ఆరా, వెన్యూ, వెన్యూ ఎన్ లైన్, అల్కాజార్ వంటి అనేక మోడళ్లకు వైర్లెస్ ఆపిల్ కార్ ప్లే మరియు ఆండ్రాయిడ్ ఆటో ప్లేను అనుమతిస్తుంది. అలాగే మే 2025లో మొత్తం 58,701 హ్యుందాయ్ యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దేశీయ మార్కెట్ 43,861 యూనిట్లు అమ్ముడైతే విదేశీ మార్కెట్లకు 14,840 యూనిట్లు రవాణా చేశారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## మీ వయస్సుకి సరిపడా నీళ్లు మీరు తాగుతున్నారా..? ఎన్ని లీటర్ల నీళ్లు తాగాలో తెలుసా..?

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే తగినన్ని మోతాదులో నీరు తాగడం చాలా అవసరం. కానీ ఒక్కో వ్యక్తికి ఎంత నీరు అవసరమో వారి వయస్సు, బరువు, చేసే పనుల మీద ఆధారపడి ఉంటుంది. చాలా మంది ఈ విషయాన్ని పట్టించుకోకుండా తక్కువ నీరు తాగుతూ ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీ మన శరీరంలో సుమారుగా 60 శాతం వరకు నీరు ఉంటుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, హానికరమైన పదార్థాలను బయటకు పంపడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలసట, తలనొప్పి, మూడ్ స్వింగ్స్ లాంటి సమస్యలకు కూడా తగినంత నీరు తాగకపోవడం ఒక కారణం కావచ్చు. 1 నుంచి 8 ఏళ్ల వయస్సు పిల్లలకు రోజుకు సుమారుగా 1.3 నుంచి 1.7 లీటర్ల మధ్య నీరు అవసరం. వారు చురుకుగా ఆడుకుంటారు కాబట్టి శరీరం తేమగా ఉండడం కోసం తగినంత నీరు తాగించాలి. 9 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వయస్సు విద్యార్థులు రోజుకి కనీసం 2 నుండి 2.5 లీటర్లు నీరు తాగాలి. చదువులో శ్రద్ధ పెట్టడానికి, శరీరంలో శక్తిని కాపాడుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సు వారు రోజుకి 2.5 నుండి 3 లీటర్ల వరకు నీటిని తీసుకోవాలి. ఎక్కువ శారీరక శ్రమ చేసే వారు.. ఎక్కువ వేడి వాతావరణంలో పనిచేసే వారు మరింత నీరు తాగాలి. ఇది శరీరంలోని నరాల పని తీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మహిళలు నెలసరి లేదా గర్భధారణ సమయంలో హార్మోన్లలో తేడాలు కనిపించడం సహజం. ఈ సమయంలో శరీరానికి ద్రవ పదార్థాల అవసరం పెరుగుతుంది. అందువల్ల రోజుకు కనీసం 3 లీటర్ల నీటిని తాగడం ద్వారా శరీరంలో డీహైడ్రేషన్ ను నివారించవచ్చు. 60 ఏళ్లు పైబడినవారు.. వయస్సు పెరిగే కొద్దీ దాహం అనిపించే స్వభావం తగ్గిపోతుంది. అందుకే తగినంత నీరు తాగకపోవడం వల్ల డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉంటుంది. కనీసం రోజుకు 1.5 నుండి 2 లీటర్ల వరకు నీరు తాగడం మంచిది. దాహం అనిపించకపోయినా కొన్ని గంటలకొకసారి తాగే అలవాటు చేసుకోవాలి.ఒక సాధారణ నియమం ప్రకారం.. ప్రతి కిలో శరీర బరువుకు కనీసం 30 మిల్లీలీటర్ల నీరు అవసరమవుతుంది. ఉదాహరణకు 60 కిలోల బరువు ఉన్న వ్యక్తికి దాదాపు 1.8 లీటర్ల నీరు అవసరం.నీరు తాగడానికి సరైన సమయాలుఉదయం లేచిన వెంటనే ఒక గ్లాస్.భోజనానికి 30 నిమిషాల ముందు.వ్యాయామం తర్వాత.పడుకునే ముందు కొద్దిగా నీరు.ఈ సమయాల్లో నీటిని తాగడం ద్వారా శరీరానికి తగిన తేమ అందుతుంది.




## ఈ ఆహారాలు మీ ఆరోగ్యానికి విషంతో సమానం.. బాబా రాందేవ్ హెచ్చరిక



ఆహార పదార్థాలు కలర్ ఫుల్ గా కనిపించేందుకు పలు రకాలు రంగులను వినియోగిస్తున్నారు. ఈ రసాయనాలు శారీరక ఆరోగ్యానికే కాదు, మానసిక ఆరోగ్యంపై కూడా, ముఖ్యంగా పిల్లల్లో, ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఈ ప్రమాదాలను గుర్తించిన అమెరికా, మానవ ఆరోగ్యంపై వాటి విష ప్రభావం వల్ల ఇప్పటికే ఎనిమిది సింథటిక్ ఆహార రంగులను నిషేధించింది. వీటిలో ఎల్లో 5, ఎల్లో 6, రెడ్ 40, రెడ్ 3, రెడ్ 10, బ్లూ 1, బ్లూ 2, గ్రీన్ 3 రంగులు ఉన్నాయి. వీటి వల్ల ఎన్ని అనర్థాలో యోగా గురు రాందేవ్ బాబా చెప్తున్నారు.. ఒక అధ్యయనం ప్రకారం, సింథటిక్ ఆహార రంగులను ఎక్కువ కాలం తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. మన జన్యు పదార్థానికి నేరుగా హాని కలిగిస్తుంది. ఇది కణ ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపిస్తుంది. చర్మంపై దద్దుర్లు, దురద వంటివి రావడం, ఇది రోగనిరోధక వ్యవస్థ ప్రతికూల స్పందనను సూచిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తీవ్రతరం కావడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తడం వంటివి జరుగుతాయి. థైరాయిడ్ గ్రంధి పనితీరు దెబ్బతినడం, ఇది జీవక్రియను, ఇతర శరీర ప్రక్రియలను ప్రభావితం చేస్తుంది. జీర్ణక్రియ, పేగు ఆరోగ్యం సంబంధిత సమస్యలు రావచ్చు. జ్ఞాపకశక్తితో పాటు ఇతర అభిజ్ఞా కార్యకలాపాలు బలహీనపడటం. ముఖ్యంగా పెరుగుతున్న పిల్లల్లో చురుకుదనం పెరగడం, ఏకాగ్రత లోపించడం వంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉంటాయి. యోగా గురు బాబా రామ్‌దేవ్ ఆహారంలో కృత్రిమ పదార్థాల వాడకానికి వ్యతిరేకంగా నిరంతరం తన వాణిని వినిపిస్తున్నారు. ఆరోగ్యం ఖర్చుతో రుచి ఎప్పుడూ రాకూడదని ఆయన నొక్కి చెబుతారు. ఆయన పరిష్కారం చాలా సులభం విషపూరిత ఆహారాలను దూరం చేయండి, యోగా జీవనశైలిని స్వీకరించండి, శరీరాన్ని సహజంగా నయం చేసుకోండి.కృత్రిమ రంగులు, రసాయనాలు కలిసిన ఆహారాలు నెమ్మదిగా శరీరంలో పేరుకుపోయే విషాలు. సహజ ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం, యోగా జీవనశైలిని అలవర్చుకోవడం, మీ నాలుక చెప్పింది కాకుండా, మీ శరీరానికి నిజంగా ఏమి కావాలో వినడం ఇవి జీవితాంతం ఆరోగ్యంగా ఉండటానికి తొలి అడుగులు. బాబా రామ్‌దేవ్ చెప్పినట్లు, "ప్రతిరోజు యోగా చేయండి, తెలివిగా తినండి %-% ఇదే అసలైన మందు." ఈ మార్పులను ఈరోజే ప్రారంభించండి. మీ శరీరం రేపు మీకు కృతజ్ఞతలు చెబుతుంది.

## సపోటా ఇలా తింటే నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు.. శరీరంలో అద్భుతాలు చూస్తారు..!



ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. సపోటా స్ట్రెస్‌ను కూడా సమర్థవంతంగా పనిచేస్తుంది. పోటాలో వుండే యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు వాపు-నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. సపోటాలో ఉండే విటమిన్ ఎ, బి, ఇ చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. సపోటా నేరుగా తినవచ్చు లేదా జ్యూస్ కూడా తీసుకోవచ్చు. సపోటా ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. కంటి ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది. సపోటా పండ్లలోని విటమిన్ ఎ, సి కంటికి మేలు చేస్తాయి. మంచి దృష్టిని రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని విష వ్యర్థాలను తొలగించి గుండెను రక్షించడంలో ఇది మేలు చేస్తుంది. శక్తిని ఇస్తుంది. రక్తపోటును కూడా అదుపులో ఉంచుతుంది. జీర్ణ ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది. ఇది కడుపు సంబంధిత సమస్యలకు తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. సపోటాలో ఫైబర్, విటమిన్ బితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ వంటి వ్యాధులను నివారిస్తాయి. సపోటాలలో సుక్రోజ్ ఎక్కువగా ఉంటుంది. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. పని చేసి అలసిపోయిన వారు ఈ పండ్లను తింటే ఫుల్ ఎనర్జీ వస్తుంది. సపోటా రెగ్యులర్‌గా తినడం వల్ల చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. సపోటా స్ట్రెస్‌ను కూడా సమర్థవంతంగా పనిచేస్తుంది. పోటాలో వుండే యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు వాపు- నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. సపోటాలో ఉండే విటమిన్ ఎ, బి, ఇ చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. సపోటా నేరుగా తినవచ్చు లేదా జ్యూస్ కూడా తీసుకోవచ్చు. ఎముకలకు మేలు చేసే కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు సపోటాలో ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. రోజూ సపోటా తింటే వృద్ధాప్యంలో ఎక్కువ మందులు వాడాల్సిన అవసరం ఉండదని నిపుణులు చెబుతున్నారు.. సపోటాలలోని ఫోలేట్, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, కాపర్, ఫాస్పరస్, సెలీనియం ఎముకలను దృఢపరుస్తుంది. గర్భిణీ స్త్రీలు ఉదయాన్నే సపోటా తింటే చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# హెచ్ఎంఎస్ 26 వ మహాసభలకు బయలుదేరిన గోదావరిఖని ఆర్జీ 1 2 3 నాయకులు కార్మికులు

**కదంతొక్కిన హెచ్ఎంఎస్ ఎర్ర దండు కార్మికులు నాయకులు**





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని తిలక్ నగర్ హెచ్ఎంఎస్ కార్యాలయం నుంచి ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలోమంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్, నస్పూర్ కాలనీ లో జరిగే హెచ్.ఎం. ఎస్. 26 వ మహాసభలకు తరలి వెళ్లారు. తిలక్ నగర్ హెచ్ఎంఎస్ కార్యాలయం నుండి రమేష్ నగర్ ఎల్బీనగర్ సీతానగర్ చౌరస్తా జిఎం ఆఫీస్ మీదుగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ 26వ మహాసభకు భారీ బైక్ ర్యాలీతొ ఆర్జీ వన్, టూ, త్రీ, ఏరియాల నుండి హెచ్ ఎం ఎస్ కార్యకర్తలను తరలించడానికి బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సభ విజయవంతం కోసం సుమారు వేయి మంది దాదాపు 12 ఏరియాల రీజియన్ నుండి రైళ్లలో, బైకులతో, మహాసభ జరిగే మంచిర్యాల జిల్లా లోని శ్రీరాంపూర్ నస్పూర్ కాలనీ కి చేరుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో హెచ్.ఎం. ఎస్. అన్ని రంగాల కార్మికులకు దిక్సూచిగా మారనుందని, కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందని. రాబోయే సింగరేణి ఎన్నికల్లో యజమాన్య తొత్తు సంఘాలను కూల్చడం ఖాయమని, రాష్ట్రంలో మరియు సింగరేణిలో హెచ్ఎంఎస్ మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని, దానికి మహాసభలే నిదర్శమని అన్నారు. ఈ మహాసభకు అనేక మంది కార్మికుల నాయకులు తరలివెళ్లారు.

## వినాయక అన్నదానం ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ సర్పంచులు





రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 31 అక్షరం న్యూస్:

రామగిరి మండలం నాగేపల్లి గ్రామం ఏ బ్లాక్ లోని ఏ బ్లాక్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ఆదివారం నాగేపల్లి గ్రామ మాజీ సర్పంచులు కొండవేనా ఓదెలు యాదవ్, తీగల సమ్మయ్య, బాపూరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రాంతము సుబిక్షంగా ఉండాలని, అందరిపై దేవుని కరుణ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు తీగల సది, ఎర్రం శంకర్, ఎండి చాంద్ పాషా, కొండవేనా ప్రభాకర్, బండి మొగిలి, యూత్ కమిటీ సభ్యులు చింతమహేందర్, కండి రవి, నామని నాగేష్, దాసరి రాజు, కారు పాకల బాలయ్య, పందుల సోమ శంకర్, పందుల లక్ష్మణ్, రాము, కొండోజు రాజు, బియ్యని వెంకటేష్, గుండం పాపయ్య, జక్కుల వెంకటేష్, దొమ్మటి కిరణ్ కుమార్, ఈదునూరి తిమోతి, చింతకుంట రాజశేఖర్, పందుల రవి, ఈసం పెల్లి అరుణ్ కుమార్, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు..

# మిర్యాల సేవలు ఘననీయం

**మాజీ సర్పంచ్ లు పల్లె,అల్లం**



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 31 అక్షరం న్యూస్:

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సేవలు గణనీయమని రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, పన్నూరు సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి అన్నారు. సెంటినరీ కాలనీలోని పన్నూరు సాయిరాం గార్డెన్ లో ఓసీపీ-1లో సీనియర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం ఆయనను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్మికుల సంక్షేమం కొరకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బత్తుల రమేష్, అసం తిరుపతి, బోగే.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు స్థానిక సంస్థ ఎన్నికల్లో అవకాశం కల్పించాలి.

**తెలంగాణ ఉద్యమకారుల కోసం విభజన విభాగం రాష్ట్ర కన్వీనర్ అన్నం ప్రవీణ్**



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 31/అక్షరం న్యూస్:

తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాగస్వాములైన తెలంగాణ ఉద్యమకారులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఫామ్ ఇచ్చి ఎన్నికల్లో అవకాశం కల్పించాలని తెలంగాణ ఉద్యమ కారుల పురం విభజన విభాగం రాష్ట్ర కన్వీనర్ అన్నం ప్రవీణ్ అన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల కోసం, సంక్షేమం కోసం, భవిష్యత్ తరాల కోసం, నీళ్ళు, నిధుల నియామకాల కోసం, పోలీస్ నిర్బంధాలను కేసులను అరెస్టులను ఎదుర్కొని తమ జీవితాలను ప్రాణంగా పెట్టి కుటుంబాలకు దూరంగా ఉండి ప్రత్యేక తెలంగాణ కోసం ఏ ప్రయోజనం లేకుండా నిస్వార్ధంగా పోరాటం చేసిన తెలంగాణ విద్యార్థులు ఉద్యమకాలను రాజకీయ పార్టీ నాయకులు వాడుకొని వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి, ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రత్యేక భూమిక పోషించిన ఉద్యమకాలను గుర్తించి పార్టీ బి ఫాం ఇచ్చి ఉద్యమకారులకు గౌరవాన్ని దక్కే విధంగా అవకాశం కల్పించాలని ప్రవీణ్ అన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి కృష్ణారెడ్డి..



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 31/అక్షరం న్యూస్:

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, గీత మందిర్ లోని బాలగణపతి, ఎంప్లాయిస్ కాలనీ గణపతి విగ్రహాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి సందర్శించారు. అనంతరం పత్తి అనిత రెడ్డి కృష్ణారెడ్డి దంపతులు ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణారెడ్డి దంపతులను ఆలయ పురోహితులు ఘనంగా సత్కరించారు.

# కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లి కి అభిషేకం

**గౌరవ బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ గారి పిలుపుమేరకు పెద్దపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ శ్రీ దాసరి మనోహర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పెద్దపల్లి లోని అయ్యప్ప టెంపుల్ వద్ద ఉదయం 10 గంటలకు**




పెద్దపల్లి ప్రతినిధి జూలై 31 అక్షరం న్యూస్

కాలేశ్వర జలాలతో తెలంగాణ తల్లి విగ్రహానికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది... కావున బిఆర్ఎస్ గౌరవ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్స్, వార్డ్ ఇన్చార్జులు, గ్రామ శాఖ అధ్యక్షులు,రైతు విభాగం నాయకులు ,విద్యార్థి విభాగం నాయకులు, మహిళా విభాగం నాయకులు, యువకులు ,బిఆర్ఎస్ఎ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అందరూ భారీ ఎత్తున తరలి రావాలని కోరారు.

# పాఠశాల పూర్వ విద్యార్థులే నేటి పంతుళ్ళు చదివిన బడిలో ఉపాధ్యాయ కొలువుల నిర్వహణ






కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 31/అక్షర న్యూస్:

జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో ఆనాటి పూర్వ విద్యార్థులే ఇప్పుడు ఉపాధ్యాయ కొలువులు నిర్వహిస్తున్నారు.చదివిన బడిలో ఉపాధ్యాయ కొలువులు నిర్వహించడం ఆనందదాయకం అని ఉపాధ్యాయులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉపాధ్యాయులు వట్టేపల్లి ప్రకాష్, రామ్ రాజయ్య, బొడిగల సమ్మయ్య, కట్కూరి వెంకట్ రెడ్డి, కొలుగురి సంపత్, మ్యాకమళ్ళ శ్రీనివాస్, వట్టేపల్లి ప్రకాష్, సంతోష్ లు ఇదే జమ్మికుంట ఉన్నత పాఠశాల లో పాఠశాలలో చదువుకున్నారు. ఆనాటి పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పదోన్నతి పై పాఠశాల కు రావడం విశేషంగా ఉంది.ప్రస్తుతం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాదం సురేష్ బాబుతో ఈ ఏడుగురు ఉపాధ్యాయులు విధులను నిర్వహించడం గమనార్హం. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల లో ఈ ఏడుగురు ఉపాధ్యాయ విధులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కు పునాదిగా సేవలు అందించేందుకు సమాయత్తం అయినట్లు ఈసందర్భంగా తెలిపారు.

ఈ అష్టదిగ్గజ ఉపాధ్యాయ మేధావులు ఎల్లవేళలా ఆ పాఠశాల పురోగతికి, విద్యార్థుల ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు తమ వంతు విద్యాబోధనలు నేర్పిస్తామని అన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన మాజీ సర్పంచ్ పడాల అజయ్



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),ఆగష్టు 31,అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి, గొల్లపల్లి, నారాయణ రావు పల్లి, సాంబయ్యపల్లి, నీరుకుళ్ల చిన్న కల్వల గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా పడాల అజయ్ మాట్లాడుతూ వినాయక చవితి మన సమాజానికి ఐక్యత, శాంతి, భక్తికి చిహ్నం. గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ గ్రామాలు, కుటుంబాలు, యువతపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్‌లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులతో కలిసి విఘ్నేశ్వరుడి పూజ కార్యక్రమంలో పాల్గొని ఉత్సవ కమిటీ నిర్వహించిన కుంకుమ పూజలు అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులను అభినందించారు.గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీలు పడాల అజయ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు పన్నాల రాములు, సింగిల్ విండో వైస్ చైర్మన్ దికొండ శ్రీనివాస్, డి.సి.ఎం.ఎస్.మాజీ డైరెక్టర్ జానీ, మాజీ సర్పంచ్‌లు రమేష్, రాజిరెడ్డి, సత్యనారాయణ రావు, విజేందర్, రమేష్ గౌడ్, ఉప సర్పంచ్‌లు గొల్లపల్లి రవి, కొమురయ్య, హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్, రాజు, శ్రవణ్,రమేష్, పడాల రవీందర్, పొన్నం చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు దాసరి సతీష్, అలాగే గ్రామ ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను రెచ్చగొడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 31: గిరిజనుల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ చిచ్చు పెడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపి సోయం బాబురావులపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర లంబాడ హక్కుల పోరాట సమితి సంఘం కార్యవర్గ సభ్యుడు బానోతు బిక్షపతి నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్ లో ఆదివారం జరిగిన మండల లంబాడ హక్కుల పోరాట సమితి సంఘం సమావేశంలో బిక్షపతి నాయక్ మాట్లాడుతూ రాష్ట్రం లో సామరస్యంగా ఉంటున్న గిరిజన తెగల మధ్య కొందరు తమ స్వార్థపూరిత ఆలోచనలతో విద్వేషాలను రెచ్చగొడుతూ చిచ్చుపెట్టడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వారు గిరిజనుల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం మాన కోవాలని, లేని పక్షంలో లంబాడీల అగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. సుప్రీం కోర్టు పంపిన నోటీసుపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి లంబాడీలకు అనుకూలంగా వి వరణ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కేతావత్ మాల్యానాయక్, బానోత్ వెంకట్ నాయక్. గుగులోతు కొంరల్లీ,రమేష్, తిరుపతి, హర్యానాయక్, మూడు దర్శ, మల్లేష్, సంతోష్, ఈర్యానాయక్, వీరన్న, అంజి. సేవలాల్ లకావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# చెన్నూర్ ఎస్బీఐ గోల్డ్ లోన్ కుంభకోణం.. 44 మంది అరెస్ట్





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

చెన్నూర్ పట్టణంలో వెలుగులోకి వచ్చిన భారీ గోల్డ్ లోన్ మోసం సంచలనంగా మారింది. 25 కిలోల బంగారం, కోటి రూపాయలకు పైగా నగదు మాయమైన ఈ కేసులో పోలీసులు 44 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ముగ్గురు బ్యాంకు ఉద్యోగులు కూడా ఉండటం మరో విశేషం.

బ్యాంకు అధికారుల ప్రకారం చెన్నూర్ ఎస్బీఐ శాఖలో 402 గోల్డ్ లోన్ ఖాతాల బంగారం (25 కిలోలు పైగా) విలువ రూ.12 కోట్ల 61 లక్షలు, అలాగే రూ.1 కోటి 10 లక్షల నగదు అక్రమంగా వినియోగించబడి దొంగిలించబడ్డాయి.

ఈ ఫిర్యాదు అందుకున్న వెంటనే రామగుండం పోలీసు కమిషనరేట్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తులో క్యాషియర్ నరిగె రవీందర్ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో నష్టపోయి, ఆ నష్టాన్ని పూడ్చుకోవడం కోసం బ్రాంచ్ మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్‌తో కుమ్మక్కై బంగారం, నగదు దొంగతనానికి పాల్పడినట్టు బయటపడింది.

మేనేజర్ ఇచ్చిన చెస్ట్ తాళం సహకారంతో రవీందర్ తరచూ బంగారం బయటకు తీసి తన స్నేహితులకు అప్పగించేవాడు. వీరు ఆ బంగారాన్ని ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు తీసుకుని, డబ్బును రవీందర్‌కి అందజేసేవారు.

ఈ విధంగా 10 ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ సంస్థల్లో 44 మంది పేర్లతో 142 గోల్డ్ లోన్లు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

ఇక మేనేజర్‌తో కుమ్మక్కై రవీందర్ తన భార్య, బంధువుల పేర్లతో తప్పుడు గోల్డ్ లోన్లు మంజూరు చేసి, బంగారం లేకుండానే రూ.1.58 కోట్లు విత్‌డ్రా చేసుకున్నాడు. అదేవిధంగా ఏటీఎంలలో నగదు రీఫిల్ సమయంలో కూడా మోసం చేసినట్లు విచారణలో తేలింది.

ఈ కుంభకోణంలో మొత్తం 21 కిలోల బంగారం మాయం కాగా, ఇప్పటివరకు 15.23 కిలోల బంగారం, రూ.1.61 లక్షల నగదు పోలీసులు రికవరీ చేశారు. మిగిలిన బంగారు ఆభరణాల కోసం దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసులు ఇప్పటివరకు ముగ్గురు బ్యాంకు అధికారులు, ప్రైవేట్ ఫైనాన్స్ ఉద్యోగులు, బంగారం తాకట్టు పెట్టిన మధ్యవర్తులు కలిపి మొత్తం 44 మందిని అరెస్ట్ చేశారు. మరికొందరు పరారీలో ఉండగా, గోల్డ్ లోన్ కంపెనీల మేనేజర్ల పాత్రపై కూడా విచారణ కొనసాగుతోంది. ఈ కేసును తక్కువ సమయంలోనే ఛేదించినందుకు దర్యాప్తు బృందాలను ఉన్నతాధికారులు అభినందించారు.



# యూరియా సరఫరా లో బిఆర్ఎస్ అబద్ధపు ప్రచారం

- కాలేశ్వరం ముంపు రైతులకు కాంగ్రెస్ భరోసా
- వరద ముంపు పరిస్థితులపై సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు కసరత్తు
- భాష మార్చకపోతే మేము మాట్లాడాల్సి వస్తది
- ఖబర్దార్ పుట్ట మధు
- బిఆర్ఎస్ నాయకుల అహంకార భాషపై మండిపడ్డ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 31 అక్షరం న్యూస్:

యూరియా సరఫరా లో బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని నిజానికి సరఫరా ఎక్కువైందని మతిస్థిమితం లేక మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతున్నాడని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ అన్నారు. ఆదివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని అసెంబ్లీ పరిధిలో మొన్న, నిన్న బిఆర్ఎస్ నాయకులు దూషణాత్మకంగా మాట్లాడారు. వారు అనొచ్చా? అతను అనొచ్చా? వాడు అనొచ్చా? మంచిగా మాట్లాడితే మేము కూడా మంచిగానే మాట్లాడతాం. కానీ మళ్లీ అహంకార భాష వాడితే ఖబడ్దార్ పుట్ట మధు అని గట్టిగా హెచ్చరించారు.

అలాగే ప్రకృతి విపత్తులు సహజం. కాలేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా రైతుల పంటలకు నష్టం జరిగితే, సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పరిశీలించి నష్టపరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే ముంపు పరిస్థితులపై కసరత్తు జరుగుతోంది" అని తెలిపారు. యూరియా సరఫరా విషయంలో బిఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. వాస్తవం ఏమిటంటే ఆర్ ఎఫ్ సి ప్లాంట్‌లో టెక్నికల్ సమస్య వల్ల కొద్ది రోజుల షట్‌డౌన్ మాత్రమే జరిగింది. అయినప్పటికీ గతేడాదికంటే ఈసారి ఎక్కువ యూరియా సరఫరా అవుతోంది. పుట్ట మధు రాజకీయ లాభం కోసం ఈ సమస్యను ఉపయోగించుకోవాలని చూసినా, అది విఫలమైంది" అని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత బిఆర్ఎస్ నాయకులు డిప్రెషన్‌లోకి వెళ్లి అహంకార భాషలో మాట్లాడుతున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శాంతియుత వాతావరణం నెలకొంది. ఇకపై ప్రజలు కుట్రపూర్వకంగా ప్రవర్తించే బిఆర్ఎస్ నేతలను దరిచేరనీయరు" అని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి గ్రామంలో పనులు మొదలయ్యాయి. రోడ్ల పనులు, శివవారం బ్రిడ్జ్, ఒడేడు బ్రిడ్జ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇది మా కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధత. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు అని విమర్శించారు. ప్రజలు ఇకపై మోసపోవరు. మీలాంటి అహంకార నేతలకు ఈ ప్రాంతంలో స్థానం లేదు. మళ్లీ దూషణాత్మక భాష వాడితే ఖబడ్దార్ పుట్ట మధు అని గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి ఎఫ్ఐ క్రాస్ రోడ్ లో సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శన



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ లో సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాతాల ప్రదర్శన నిర్వహించారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా ఉండడం, ప్లాస్టిక్ నిషేధం, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, దోమల నిర్మూలనపై పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ వార్డు అధికారులు శ్యామ్, అభినవ్, సానిటరీ జవాన్ సూర్య , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , కళాకారులు ఈదునూరి పద్మ, శానాగొండ రవీందర్, దయా నర్సింగ్, రాజనర్సు, సుధాకర్ ,రమ,స్పందన, శ్వేత ,ఆర్ పి లు,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. అనంతరం సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ గారు తెలిపారు.

లిఅనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను సీపీ ప్రారంబించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నది లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాస్, సిసి హరీష్, ఆర్ఎస్ఐ పోచలింగం, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఖర్చంత మాదే తమ్మి

- విగ్రహం మొదలు.. నిమజ్జనం దాకా
- చందా రాస్తాం.. అన్నదానం చేస్తాం
- వినాయక ఉత్సవాలపై లోకల్ లీడర్ల నజర్



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 31(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని 22 గ్రామాలలో ప్రతి గ్రామంలో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా లోకల్ లీడర్ల హడావుడి ! విగ్రహం మొదలుకొని నిమజ్జనం దాకా ఖర్చు మనదే తమ్మి తగ్గేది లేదు! చందా రాస్తాం అన్నదానం చేస్తాం వినాయక ఉత్సవాలపై లోకల్ లీడర్ల రాజకీయ భరోసా కల్పనకు శ్రీకారం చుట్టారు స్థానిక ఎన్నికలవేళ ప్రజలకు దగ్గర అయ్యేందుకు ప్లాన్. కుదిరితే 5 10 కట్నం లేదంటే అన్నదానానికి ఆర్థిక సాయం గణేష్ నవరాత్రుల పుణ్యమాని రాజకీయ నాయకుల హడావుడి అంత ఇంత కాదని ఓ వైపు స్థానిక సంస్థల ఎన్నికలు ఉత్కంఠను రేపుతున్నాయి. మరో ఓవైపు ప్రభుత్వ0 రిజర్వేషన్ విషయంపై సీరియస్ కసరత్తు చేస్తుంటే మరోవైపు ఎన్నికల నిర్వహణ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం స్పీడు పెంచింది ఈ నేపథ్యంలో ఏ క్షణైన నోటిఫికేషన్ వెలువడ వచ్చు అనే చర్చ జరుగుతుంది దీంతో గ్రామాల్లో ఇప్పటికే పొలిటికల్ హిట్ మొదలైంది ప్రధాన పార్టీలకు చెందిన లీడర్లు ప్రజలకు మరింత చేరువగా అయ్యేందుకు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు ఈ వినాయక చవితి నవరాత్రుల వేడుకలు తమకు కలిసి వచ్చేలా ప్లాన్ చేసుకుంటున్నారు భారీగా ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నారు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఆశమవులు వినాయకుడి విగ్రహం ఖర్చులో పాటు మండపాల నిర్వహణ అన్నదానం సహా నిమర్జనం ఖర్చు భరించేందుకు ముందుకు వస్తున్నారు గతంలో చందాలు అంటేనే బీబేలు ఎత్తిపోయిన నాయకులు అన్నదానానికి వెనుక ముందు ఆయన వారంతా ఇప్పుడు ఉత్సవాలను ధూమ్ ధామ్ గా నిర్వహించేందుకు గ్రామంలోని యువతకు హామీ మీద హామీలు ఇస్తున్నారు ఇప్పటికే గణేష మండపాల వద్ద లీడర్ల సందడి నెలకొంది




### ఇక రిజర్వేషన్లు అంశం లేకున్నా



ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు 42% రిజర్వేషన్ చుట్టూ తిరుగుతుంది బీసీలకు రిజర్వేషన్లు రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్దామని ప్రభుత్వం చెబుతుంది దీంతో అసలు ఏ పంచాయతీ ఏ వర్గానికి రిజర్వ్ అవుతుందో తెలియని అయోమయ పరిస్థితి ఉంది అయినా నాయకుల అంచనాలు మాత్రం మరోలా ఉన్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న రిజర్వేషన్ల ప్రకారం పంచాయతీలు ఏఏ వర్గానికి రిజర్వ్ అయ్యే అవకాశం ఉందో! లెక్కలు వేసుకుంటున్నారు రిజర్వేషన్లు అమలు చట్టప్రకారం కాకుండా పార్టీ ప్రకారం ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం కూడా జరుగుతుంది అదే జరిగితే తమ బలం చూపించి టికెట్ తమకే దక్కేలా పార్టీని ఒప్పించేందుకు గణేష్ ఉత్సవాలను అవకాశం గా వాడుకోవాలని ఆశావాహులు భావిస్తున్నట్లు తెలుస్తుంది పండగపూట సాగుతున్న ఈ లోకల్ రాజకీయాల్లో లంబోదరుడు ఎవరి విఘ్నలను తొలగిస్తారో ఎవరిని నీటిలో నిమజ్జనం చేస్తారు చూడాలి

# 'త్రిబాణధారి బార్బరిక్' సినిమా మెప్పించిందా..

సినిమా రివ్యూ: 'త్రిబాణధారి బార్బరిక్'




మన పురాణాల్లోని పాత్రలను తీసుకొని పలు పుక్కిటి పురాణ గాథలు వెలుగు చూశాయి. అలాంటి గాథలతోనే పలు చిత్రాలు తెరకెక్కి అలరించాయి. ఇప్పుడు ఆ తరహా గాథతోనే 'త్రిబాణధారి బార్బరిక్' వెలుగు చూసింది. ఘటోత్కచుని కుమారుడైన బార్బరీకునికి యుద్ధవిద్యల్లో ఉన్న ప్రతిభను చూసి దేవతలు ముచ్చటపడి, అతనికి మూడు బాణాలను ప్రసాదించారు. ఆ మూడు బాణాలతో అతనికి ముల్లోకాలలోనూ తిరుగులేదంటూ వరాన్ని ప్రసాదించారు. అయితే ఆ వరం కారణంగా ఎక్కడ పాండవులకు ఆపద కలుగుతుందో అనే భయంతో కృష్ణుడు బార్బరీకుడిని వధించాడనే కథ ఒకటి ప్రాచుర్యంలో ఉంది. వ్యాస భారతంలో కానరాని ఈ కథను ఆధారం చేసుకొని 'త్రిబాణధారి బార్బరిక్' తెరకెక్కింది. సత్య రాజ్, వశిష్ట ఎన్ సింహా, ఉదయభాను, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్, మేఘన కీలక పాత్రల్లో నటించారు. మోహన్ శ్రీవత్స దర్శకత్వంలో మారుతి సమర్పణ.. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది.

కథ:

డాక్టర్ శ్యామ్ కత్తు (సత్యరాజ్) పేరున్న సైకియాట్రిస్ట్. ఓ ప్రమాదంలో కొడుకు, కోడలు చనిపోవడంతో మనవరాలు నిధి (మేఘన) బాధ్యతను తానే తీసుకుని అల్లారుముద్దుగా పెంచుకుంటాడు. ఆగస్ట్ 15న నిధి కిడ్నాప్‌కు గురవుతుంది. మనవరాలి జాడ కోసం పోలీసులను ఆశ్రయిస్తాడు శ్యామ్. ఇన్‌స్పెక్టర్ (వీటివి గణేష్) కానిస్టేబుల్ చంద్ర (సత్యం రాజేశ్)కు ఈ కేసును అప్పగిస్తాడు. ఇదొక కోణం. మరోవైపు రామ్ (వశిష్ట) విదేశాలకు వెళ్లి స్థిరపడాలని, తల్లిని బాగా చూసుకోవాలని కలలు కంటాడు. అయితే ఆర్థిక పరిస్థితి సహకరించదు. అతని స్నేహితుడు, హైదరాబాద్ నగరంలో ఒక ప్రాంతానికి డాన్‌గా ఉన్న వాకిలి పద్మకు మేనల్లుడు అయిన దేవ్ (క్రాంతి కిరణ్) చెడు వ్యసనాలకు అలవాటు పడి అప్పుల పాలవుతాడు. కష్టాలు తీరడానికి రామ్, దేవ్ కలిసి అడ్డదారిలో డబ్బు సంపాదించాలనుకుంటారు. దాని కోసం వారేం చేశారు? తప్పిపోయిన నిధి ఏమయింది? మనవరాలి కోసం శ్యామ్ ఏం చేశాడు? నిధి మిస్సింగ్‌కు రామ్, దేవ్‌కి మధ్య ఉన్న సంబంధం ఏంటి? ఈ కథకు బార్బరికుడికి సంబంధం ఏంటి? అన్నదే మిగతా కథ.

విశ్లేషణ:

బార్బరీకుడు త్రిబాణాలతో కురుక్షేత్రంను ఆపగలడని, ఆయన దగ్గర ఉండే మూడు బాణాలకు ఒక్కో ప్రత్యేకత ఉంటుందని వాటిని తెలియజేస్తూ ఆసక్తికరంగా కథను ప్రారంభించాడు దర్శకుడు. అలాగని ఇది మైథలాజికల్ సినిమా కాదు. కీలక పాత్రధారికి బార్బరికుడు అనే క్యారెక్టర్‌ను ప్రేరణగా తీసుకున్నారంతే. ఆ తర్వాత తాత - మనవరాలి స్టోరీలోకి తీసుకెళ్లారు. ఫస్ట్ హాఫ్ వేగంగా సాగుతుంది. ఇంటర్వెల్ ట్విస్ట్ సూపర్ అనేలా ఉంటుంది. ఇంటర్వెల్ తర్వాత కానిస్టేబుల్ సాయంతో సత్యరాజ్ ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టినప్పటి నుంచి కథలో సంఘర్షణ, మరింత ఆసక్తి పెరుగుతాయి. కానీ సెకెండ్ హాఫ్ స్లోగా నడుస్తుంది. కథ అక్కడక్కడే తిరుగుతున్న భావన కలుగుతుంది. కేసును ఛేదించే క్రమంలో బార్బరికుడు ఏం చేశాడనేది ఇక్కడ సత్యరాజ్ పాత్రకు లింక్ చేయడం ఆసక్తి కలిగించింది. క్లైమాక్స్ ట్విస్ట్‌లు అలరిస్తాయి. పరిస్థితుల వల్ల మనుషుల్లో ఎలాంటి మార్పులొస్తాయో ఈ కథలో చెప్పారు. రాముడి వేషంలో రావణుడిలా మన చుట్టూ ఉన్న వాళ్లని కనిపెట్టాలి అంటూ అమ్మాయిలకు సందేశం ఇచ్చారు. అయితే ఉదయ భాను, దేవ్ సన్నివేశాల్లో చాలా చోట్ల లాజిక్స్ మిస్ అయ్యాయి.

నటీనటులు, సాంకేతిక నిపుణుల పనితీరు...

మానసిక నిపుణుడిగా శ్యామ్ కత్తు పాత్రకు సత్యరాజ్ న్యాయం చేశారు. కేసు ఛేదించే క్రమంలో మాటలతో కాకుండా కళ్లతోనే ఎక్కువగా అభినయించారు. సత్యరాజ్ మనవరాలు నిధి పాత్రలో మేఘన నటన బావుంది. ఎక్కువ కథ ఆమె చుట్టూ తిరుగుతుంది. పలు చిత్రాల్లో నెగెటివ్ పాత్రలు చేసిన వశిష్ట ఎన్ సింహా ఇందులో పాజిటివ్, నెగటివ్ రెండు రకాల పాత్రలు చేశాడు. మంచి జీవితం కోసం విదేశాలకు వెళ్ళాలని, తల్లిని బాగా చూసుకోవాలనే కొడుకుగా మంచి నటన ప్రదర్శించాడు. కొత్తగా వెండితెరకు పరిచయమైన క్రాంతి కిరణ్ ఫర్వాలేదనిపించాడు. ఉదయభాను చాలా గ్యాప్ తర్వాత వెండితెరపై కనిపించింది. వాకిలి పద్మగా లేడీ డాన్ పాత్రలో మెప్పించింది. నటనకు మంచి ఆస్కారం ఉన్న పాత్రే. కానీ ఒక పాట, కొన్ని సీన్లకే పరిమితం చేశారు. సత్యం రాజేశ్ పాత్ర కీలకం. పోలీస్ పాత్రకు తన వంతు న్యాయం చేశాడు. సాంచీ రాయ్, మేఘన ఫర్వాలేదనిపించారు. వీటీవీ గణేష్ పాత్ర ఓకే అనేలా ఉంది. కానీ అంతగా నవ్వులు పండలేదు. కుశేందర్ రమేష్ రెడ్డి సినిమాటోగ్రఫీ బావుంది. నైట్ మోడ్ సీన్స్ బాగా తెరకెక్కించాడు. ఎడిటర్ ఇన్వెస్టిగేషన్ సీన్స్‌లో అక్కడక్కడా కత్తెర వేసుంటే బావుండేది. ఇన్ఫ్యూజన్ బ్యాండ్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకు ఎసెట్. అయితే పాటలు అంతగా ఆకట్టుకునేలా లేవు. నిర్మాణ విలువలు కూడా బావున్నాయి. అయితే కథగా చూస్తే కొత్తదేమీ కాదు. రెగ్యులర్ రివేంజ్ డ్రామానే. కథను నడపడంలో దర్శకుడు కొంత మేర సక్సెస్ అయ్యాడనే చెప్పాలి. మాటలు బావున్నాయి.

# ప్రమాద రహిత సంస్థగా సింగరేణి....

**గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు..**

**సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్. బాలరామ్**




బెల్లంపల్లి, ఆగస్టు 31గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని కార్మిక సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని అవసరమైన చర్యలను తక్షణమే తీసుకుంటామని అన్నారు రక్షణ త్రైపాక్షిక సమావేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్.

మంచిర్యాల జిల్లా ఎం ఎస్ ఆర్ గార్డెన్స్ లో అదివారం జరిగిన 49వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశంలో ఆయన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మికసంఘాల ప్రతినిధులు, సింగరేణి అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు.. సమావేశానికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ అధ్యక్షత వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

సి అండ్ ఎండీ బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఉత్పత్తిలో ఆదర్శప్రాయంగా ఉందని, అలాగే రక్షణలో కూడా ప్రమాద రహిత కంపెనీగా రూపుదిద్దాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ప్రతి కార్మికుని ప్రాణాలు ఎంతో విలువైనవని జరగకుండా, ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, అలాగే యాజమాన్యంతో పాటు కార్మికులు కూడా రక్షణను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రాణనష్టం చాలా ప్రమాదాల్లో నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్లే చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ లేని పని ప్రదేశాల్లో విధులు నిర్వహించమని యాజమాన్యం ఎప్పుడూ ఒత్తిడి చేయబోదని అదే సమయంలో ప్రతీ ఒక్కరూ కూడా స్వీయ రక్షణ అత్యంత ముఖ్యమన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. అలాగే మహిళా ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, వారి రక్షణ తప్పనిసరిగా సంస్థ చూసుకుంటుందని తెలియజేశారు.

ఈ సమావేశంలో గనుల్లో రక్షణ పెంపుదలకు కార్మిక సంఘాలు అనేక సూచనలు చేశాయి. నాణ్యమైన హెల్మెట్లు, బూట్లు సరఫరా చేయాలని, వైద్య సేవలు పెంపుదల, క్యాంటీన్లలో మెరుగైన సౌకర్యాలు. కొత్త యంత్రాల కొనుగోలు, ఆధునీకరణ, అవసరమైన సిబ్బంది నియామకం వంటి అనేక అంశాలపై గుర్తింపు కార్మిక సంఘం ఎ ఐ టి యుసి యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, %ూ౦ఖజ% జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఇతర నాయకులు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో మహిళలకు భూగర్భంలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ థా, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ టి.ఆర్.కన్నన్, ఇతర డి.జి.ఎం.యస్. అధికారులు సింగరేణి వ్యాప్తంగా రక్షణ పెంపుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

అనంతరం సంస్థ డైరెక్టర్లు (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు (ఆపరేషన్స్) .సూర్యనారాయణ, (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పా గౌతం పొట్రూ %ూూూ% రక్షణ చర్యలపై ప్రసంగించారు.సమావేశంలో ముందుగా ఇటీవల పలు ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికులకు సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ రక్షణ నివేదికను సమర్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, ఎస్ సి జెడ్, హైదరాబాద్, టి.ఆర్.కన్నన్, డైరెక్టర్ (ఎలక్ట్రికల్ %డ% మెకానికల్) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ %డ% ప్రాజెక్ట్స్) కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పీపీ %డ% డబ్ల్యూ) గౌతమ్ పొట్రు ఐ.ఏ.ఎస్, ఎస్సీడబ్ల్యూయు ప్రెసిడెంట్ వి.సీతారామయ్య, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్, ఐఎన్ టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, ప్రెసిడెంట్ సియం ఓఎబి టి.లక్ష్మీపతి గౌడ్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), ఎస్ సి జెడ్ హైదరాబాద్ అశోక్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), హైదరాబాద్ ఉమేష్ యం.సావర్కర్, ఎన్. నాగేశ్వర రావు గారు, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్ట (ఎలక్ట్రికల్), రాజ్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్), హైదరాబాద్ ఎస్.ఆనందవేల్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మెకానికల్), . హైదరాబాద్ పి.కె.జైన్, జనరల్ మేనేజర్ సేఫ్టీ కార్పొరేట్ సి.హెచ్.శ్రీనివాస్, జనరల్ మేనేజర్ సిపిపి మనోహర్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ సుభాని, జనరల్ మేనేజర్ శ్రీరాంపూర్ ఏరియా యం.శ్రీనివాస్ మరియు కార్పొరేట్ జనరల్ మేనేజర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తలోక సినిమా సమీక్ష



సినిమా రంగానికి చెందిన వాళ్ళు 'ఇలాంటి స్టోరీ గతంలో రాలేద'ని చెప్పుకోవడం, 'ఇలాంటి సినిమా ఇండియాలో రాలేద'ని చెప్పడం పరిపాటిగా మారిపోయింది. అలానే లేటెస్ట్ గా విడుదలై 'కొత్త లోక 1: చంద్ర' ఇండియాలోనే ఫస్ట్ లేడీ సూపర్ హీరో మూవీ అని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో టైటిల్ రోల్ ను కళ్యాణీ ప్రియదర్శన్ పోషించగా, దీన్ని మలయాళంలో దుల్కర్ సల్మాన్ నిర్మించాడు. డొమినిక్ అరుణ్ డైరెక్ట్ చేశాడు. ఈ సినిమా ఓనమ్ కానుకగా మలయాళంలో ఆగస్ట్ 28వ తేదీ విడుదలైంది. ఇతర భాషల్లో కాస్తంత ఆలస్యంగా 30న రిలీజైంది. మరి కళ్యాణీ ప్రియదర్శన్ నటించిన ఈ లేడీ ఓరియంటెడ్ సూపర్ హీరో మూవీ ఎలా ఉందో చూద్దాం...

కథేమిటంటే...

ఇది నీల అనే గిరిజన బాలిక కథ. రాజుల కాలంలో ఓ తండాలో ఆమె జన్మిస్తుంది. ఆ ప్రాంతపు రాజు అహంకారంతో నీల ఉండే గూడెం మొత్తాన్ని తగలబెట్టేస్తాడు. దాంతో నీల కుటుంబం దగ్గరలోని గుహలోకి వెళ్ల తలదాచుకుంటుంది. ఆ లోపల తలతెగిపడిన అమ్మవారి విగ్రహాన్ని నీల చూస్తుంది. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ నీల కు అతీంద్రియ శక్తులు వస్తాయి. ఆమె ఇమ్మోర్టల్ గా మారిపోతుంది. తన కూతురు రక్తం తాగే యక్షిణి అని గుర్తించిన నీల తల్లి ఆమెను గూడెం వదలి పారిపొమ్మని చెబుతుంది. అలా నీల కొన్ని వందల సంవత్సరాల పాటు మరణం లేకుండానే జీవిస్తుంటుంది. అయితే ఆమెకు తనలాంటి వారే ఈ లోకంలో మరికొందరు ఉన్నారని తెలుస్తుంది. అందులోని మంచివారి సాంగత్యంతో తల్లి చెప్పినట్టు మంచి పనులు చేస్తూ, ఇబ్బందుల్లో ఉన్నవారిని ఆదుకోవడానికి ప్రయత్నిస్తుంటుంది. అలా ఒక కార్యం నిమిత్తం ఆమె చంద్ర పేరుతో బెంగుళూరులోకి అడుగు పెడుతుంది. అక్కడ బేకరిలో పనిచేస్తుంటుంది. అదే సమయంలో ఆ నగరంలో పొలిటీషిన్స్, పోలీస్ ఆఫీసర్స్ అండతో ఓ అండర్ వరల్డ్ మాఫియా ఆర్గాన్ ట్రాఫికింగ్ చేస్తుంటుంది. అమాయకులను కిడ్నాప్ చేసి చంపేస్తుంటుంది. తన కళ్ళ ముందు జరుగుతున్న ఈ అక్రమాలను సూపర్ పవర్స్ ఉన్న చంద్ర ఎలా ఎదుర్కొంది? ఈ క్రమంలో ఆమెకు ఎదురైన సమస్యలు ఏమిటనేది? మిగతా కథ.

ఎలా ఉందంటే...

సహజంగా హాలీవుడ్ సినిమాల్లో వాంపైర్స్ గా అందమైన అమ్మాయిలను చూపిస్తూ ఉంటారు. అప్పుడప్పుడూ వారి నిజ రూపం బయటపడుతూ ఉంటుంది. అయితే... ఇందులో చంద్రగా మారిన నీల ఎప్పుడూ అందంగానే ఉంటుంది. అప్పుడప్పుడూ కోర పళ్ళు మాత్రం బయటకు వస్తుంటాయి. కనిపించిన ప్రతి ఒక్కరి రక్తాన్ని తాగేసే రక్తపిశాచి కాదు ఈమె... బ్లడ్ బ్యాంక్ నుండి 'ఓ పాజిటివ్' బ్లడ్ తెప్పించుకుని, ఫ్రిజ్ లో భద్రపర్చుకుని, అవసరమైనప్పుడు తాగుతుందన్నమాట! అలాంటి చంద్ర జీవితంలోకి ప్రవేశించిన సన్నీ (నస్లెన్) జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? చంద్ర గురించి ఆరా తీయాలని అనుకున్న పోలీస్ ఆఫీసర్ గతి ఏమైందన్నది మిగతా సినిమా. దర్శకుడు డొమినిక్ అరుణ్, నిర్మాత దుల్కర్ సల్మాన్ తీయాలనుకుంటున్న 'లోక 1: చంద్ర' యూనివర్స్ లో ఇది తొలి భాగం మాత్రమే. అందువల్ల జవాబు దొరకని ప్రశ్నలు చాలానే ఉంటాయి. ఈ సినిమా నిర్మాతలకు లాభాలు తెచ్చిపెడితే... మిగిలిన భాగాలను తెరకెక్కించినప్పుడు ఈ ప్రశ్నలకు జవాబు దొరికే ఆస్కారం ఉంటుంది. ఈ మూవీ ప్రథమార్థం ఆసక్తికరంగా ఉన్నా... ద్వితీయార్థం అంతా కంగాళీగా సాగింది. సెకండ్ హాఫ్ లో టోవినో థామస్ ఎంట్రీ, సౌబిన్ షాహిర్ గెస్ట్ రోల్, క్లయిమాక్స్ లో దుల్కర్ సల్మాన్ కనిపించడం... ఇవి మలయాళీ ప్రేక్షకులకు కొంత ఆనందాన్ని కలిగించొచ్చు కానీ తెలుగువాళ్ళకు వీళ్ళ స్క్రీన్ ప్రెజెన్స్ ఎలాంటి అదనపు ఉత్సాహాన్ని ఇవ్వదు. రొటీన్ చిత్రాలకు కాస్తంత భిన్నంగా ఉన్నదన్న మాట తప్పితే... 'కొత్త లోక'లో చెప్పుకోదగ్గ కొత్తదనం ఏమీ లేదు.

నటీనటుల విషయానికి వస్తే కళ్యాణి ప్రియదర్శన్ టైటిల్ రోల్ ను సమర్థవంతంగా పోషించింది. యాక్షన్ సీన్స్ ఈజీగా చేసేసింది. మానసిక సంఘర్షణకు గురయ్యే సన్నివేశాలను బాగా ప్లే చేసింది. ఆమె బోయ్ ఫ్రెండ్ గా 'ప్రేమలు' ఫేమ్ నస్లెన్ కె గఫూర్ నటించాడు. అతను, అతని మిత్రబృందం ద్వారా ప్రేక్షకులకు చెప్పుకోదగ్గ వినోదం లభించింది. పోలీస్ ఆఫీసర్ గా శాండీ బాగా యాక్ట్ చేశాడు. ఇతర ప్రధాన పాత్రలు పోషించిన నటీనటులు తెలుగువారికి పరిచయం లేని వారే. ప్రభాస్ 'కల్కి'లో కీ-రోల్ ప్లే చేసిన అన్నా బెన్ ఇందులో సన్నీ ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ గా యాక్ట్ చేసింది. ఈ సినిమా మెయిన్ హైలైట్ యానిక్ బెన్ యాక్షన్ కొరియోగ్రఫీ, జేక్స్ బెజోయ్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్. నిమిష్ రవి సినిమాటోగ్రఫీ కూడా బాగుంది. దుల్కర్ సల్మాన్ తో ఉన్న అనుబంధం కారణంగా ఈ సినిమాను తెలుగులో సూర్యదేవర నాగవంశీ విడుదల చేశారు. అయితే సినిమా పబ్లిసిటీలో జరిగినట్టే... తెలుగులో వచ్చిన టైటిల్ కార్డ్స్ లోనూ బోలెడన్ని తప్పులు దొర్లాయి. వాటిని గురించి మేకర్స్ కు ఇసుమంత కూడా పట్టింపులేదనేది అర్థమైంది. టెక్నికల్ గా బాగున్నా... కథంతా కంగాళీగా సాగడంతో రెగ్యులర్ మూవీ లవర్ 'కొత్త లోక'ను ఎంజాయ్ చేయడం కష్టమే!

# నారా రోహిత్ 'సుందరకాండ' మెప్పించిందా



లెక్చరర్‌ని ప్రేమించిన అమ్మాయి కథతో వెంకటేశ్ హీరోగా కె. రాఘవేంద్రరావు రూపొందించిన చిత్రం 'సుందరకాండ'. అయితే దానికి రివర్స్ లో స్టూడెంట్ ని ప్రేమించిన లెక్చరర్ కథతో తయారైన సినిమా తాజా 'సుందరకాండ' . హిట్టు మొహం చూసి చాలా కాలమైన నారా రోహిత్ క్రిటికల్ సబ్జెక్ట్ కి ఓటేశాడు. నైఫ్ ఎడ్జ్ లాంటి ఈ కథని ఎంతో కన్వెసింగ్ గా చెబితే తప్ప ఆడియన్స్ కి డైజెస్ట్ అవదు. మరి కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మాతలుగా వచ్చిన ఈ సినిమా జనాలను ఎలా ఆకట్టుకుంటుందో చూద్దాం.

సిద్ధార్థ్ (నారా రోహిత్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. నలభైకి దగ్గర్లో ఉంటాడు. కానీ పెళ్లి కాదు. అమ్మాయిల్లో అతనికి నచ్చిన ఐదు గుణాలు ఉండాలని, అలా ఉన్నవాళ్లనే పెళ్లి చేసుకుంటానని ఫిక్స్ అయి కూర్చుంటాడు. అలా చాలామంది అమ్మాయిలను తిరస్కరిస్తాడు. చిన్నప్పుడు స్కూల్లో తన సీనియర్ వైష్ణవి (శ్రీదేవి విజయ్‌కుమార్)లో అతను గమనించిన ఐదు క్వాలిటీస్ తనకు కాబోయే భార్యలో ఉండాలని కోరుకుంటాడు. కుటుంబ సభ్యులు, స్నేహితులు ఎంతగా చెప్పినా మాట కూడా వినడు. ఉద్యోగ రీత్యా అమెరికా వెళ్తున్న సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో ఐరా (వృతి వాఘాని) సిద్ధార్థ్‌కి తారసపడుతుంది. ఫస్ట్ లుక్‌లోనే ఆమెను ఇష్టపడతాడు. దాంతో అమెరికా ప్రయాణం క్యాన్సిల్ చేసి ఐరాని పెళ్లికి ఒప్పిస్తాడు. ఐరా తల్లితో పెళ్లి విషయం మాట్లాడటానికి వెళ్తే అక్కడొక ట్విస్ట్. ఆ ట్విస్ట్ ఏంటి? చిన్నప్పుడు ఇష్టపడ్డ వైష్ణవి తారసపడటంతో ఏం జరిగింది. సిద్ధార్థ్, ఐరా పెళ్లి జరిగిందా? లేదా? అన్నది కథ.

## విశ్లేషణ

ఏజ్ బార్ అయిన ఓ యువకుడి ప్రేమకథ ఇది. సిద్ధార్థ్ పెళ్లి చూపులు సీన్తో కథ మొదలవుతుంది. తను కోరుకున్న ఐదు గుణాల విషయంలో కాంప్రమైజ్ కాడు సిద్ధార్థ్. ఆ అయిదు గుణాలను చెప్పడానికి కాస్త సమయం తీసుకున్నాడు దర్శకుడు. ఇక చిన్నప్పటి క్లాస్మేట్ శివ (అజయ్)తో ఫైట్ సీన్ అవసరం లేదనిపించింది. ఏదో యాక్షన్ పార్ట్ ఉండాలి అన్నట్లు ఆ సీన్ ఇరికించిన ఫీలింగ్ కలుగుతుంది. ఆ తర్వాత కథ వైజాగ్కి షిఫ్ట్ అవుతుంది. కథలోకి సత్య, బేబీ సునయన రావడంతో పరుగులు తీస్తుంది. అయితే కథ ఇంటర్వెల్కి చేరుకుంటున్న సమయానికి కథలో కాన్ఫ్లిక్ట్ ఏంటనేది తెలిసిపోతుంది. నెక్స్ట్ జరగబోయేది ఇదే అని అర్థమైపోతుంది. అయినా సెకెండాఫ్ ఎంగేజ్ చేసేలా ఉంటుంది. సెకెండాఫ్ ఊహకు దగ్గరగానే ఉన్నా ఏం జరగబోతోంది%ా% దర్శకుడు ఎలా చెప్పగలడు అనే క్యూరియాసిటీని పెంచుతుంది. ఆ ఆసక్తి కలిగించడానికి దర్శకుడు హీరోహీరోయిన్ల మధ్య రాసుకున్న సంభాషణలే కారణం. దానితోపాటు సత్య పాత్ర, ఫ్రెండ్స్ మధ్య సింపుల్ వేలో ఇచ్చిన ఫన్, ఫీల్ గుడ్ సీన్స్ను దర్శకుడు పర్ఫెక్ట్ గా వర్కవుట్ చేయడంతో కాన్ఫ్లిక్ట్ ఇష్యూ పక్కకు వెళ్లిపోయింది. సిద్ధార్థ్, ఐరా, వైష్ణవి ముగ్గురు మధ్య సాగే సున్నితమైన పాయింట్ ఇది. దర్శకుడు చెప్పిన విధానంలో ఏమాత్రం తడబడ్డా సినిమా తేడా కొడుతోంది. తల్లిని ప్రేమించి పిల్లతో పెళ్ళి అనే పాయింట్ ను దర్శకుడు కన్వెన్సింగ్ చెప్పడంలో ఎక్కడా తడబాటుకు లోను కాలేదు. అక్కడే చక్కని సన్నివేశాలు, స్క్రీన్ ప్లే తో బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్లి దర్శకుడిగా తనని తాను నిరూపించుకున్నాడు. చివర్లో క్లాస్ పీకిన భావన కలిగినా భావోద్వేగాలు పండంచటంతో బోర్ కొట్టదు.

## నటీనటుల పనితీరు..

నారా రోహిత్ యూత్ ఫుల్ సినిమా చేసి చాలా కాలమైంది. బొద్దుగా ఉన్నా ఇందులో యూత్ ఫుల్ లుక్ లో కనిపించాడు. సిద్ధార్థ్ పాత్రకు న్యాయం చేశాడు. వృతి వాఘునిది కీలకమైన పాత్రే. గ్లామర్ గా, యాక్టివ్ గా కనిపించింది. శ్రీదేవి విజయ్ కుమార్ షాకింగ్ లుక్లో కనిపించింది. టీనేజ్ అమ్మాయిగా, టీనేజ్ దాటిన అమ్మాయికి తల్లిగా రెండు వేరియేషన్స్ పర్ఫెక్ట్గా చూపించింది. ఆమె పాత్రలో నటనకు మంచి స్కోప్ ఉంది. ఇక సినిమాలో మెయిన్ ఎంటర్టైనర్ సత్య అనే చెప్పుకోవాలి. ఆద్యంతం తనదైన శైలి కామెడీతో మెప్పించాడు. భారంగా ఉన్న సన్నివేశాల్లో హాస్యం తో అలరించాడు. తనకు రాసిన ప్రతి డైలాగ్ నవ్వించింది. అతని భార్యగా బేబీ సునయన కూడా మంచి పాత్రే దక్కింది. రోహిత్ కు అక్కగా వాసుకి క్యారెక్టర్ బావుంది. ఉంది. నరేశ్, రూపాలక్ష్మికి ఈ తరహా పాత్రలు కొత్తేమీ కాదు. ఫ్రెండ్స్ గ్యాంగ్ లో అభినవ్ గోమటం బాగా చేశాడు. అజయ్, వీటీవీ గణేష్ చిన్న పాత్రల్లో మెరిశారు. ప్రదేశ్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ బాగుంది. లియోన్ జేమ్స్ మ్యూజిక్ ఫర్వాలేదు. కొన్ని సన్నివేశాల్లో సౌండింగ్ కాస్త ఎక్కువ అనిపించింది. 'డియర్ ఐరా' పాట బాగుంది. మిగిలిన పాటలు బాగున్నా కథకు స్పీడ్ బ్రేక్ అనిపించేలా ఉన్నాయి. నేపథ్య సంగీతం బాగుంది. పాయింట్లో చిన్నచిన్న లూప్ హెూల్స్ ఉన్నా పాత్రలకు దర్శకుడు రాసుకున్న మాటలు ప్లస్ అయ్యాయి.

# ఆసియా కప్ మ్యాచ్ టైమింగ్స్‌లో మార్పు

ఆసియా కప్ 2025 ప్రారంభానికి మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి మొదలవుతుంది. ఇందులో ఆసియాలోని 8 జట్లు తలపడనున్నాయి. అయితే, టోర్నమెంట్ ప్రారంభానికి ముందు ఒక పెద్ద అప్‌డేట్ వచ్చింది. ఆసియా కప్ మ్యాచ్‌ల సమయాలలో ఒక ముఖ్యమైన మార్పు చేశారు. ఈ టోర్నమెంట్ యూఏఈ (దుబాయ్)లో జరుగుతుంది. నిజానికి, ఈ మ్యాచ్‌లు యూఏఈ కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ, పగటిపూట ఎక్కువగా వేడిగా ఉండటం వల్ల మ్యాచ్‌ను అరగంట ఆలస్యంగా, అంటే సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభించాలని నిర్ణయించారు.ఆసియా కప్ 2025 ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, ఇప్పుడు షెడ్యూల్‌లో మార్పు కారణంగా, భారత్‌లో ఈ మ్యాచ్‌లను రాత్రి 8 గంటల నుంచి ప్రత్యక్షంగా చూడవచ్చు. యూఏఈలో సెప్టెంబర్ నెలలో దాదాపు 40 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. ఈ వేడి నుంచి ఆటగాళ్లకు కాస్త ఉపశమనం లభించడానికి మ్యాచ్ సమయాన్ని అరగంట పెంచారు. క్రికెట్ బోర్డు ఈ సమయాన్ని మార్చాలని బ్రాడ్‌కాస్టర్స్‌ను కోరింది. ఆ



తర్వాత భరించలేని వేడిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆసియా కప్‌లో ఫైనల్‌తో కలిపి మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. వీటిలో 18 మ్యాచ్‌ల సమయాలను అరగంట పెంచారు. ఈ 18 మ్యాచ్‌లు డే-నైట్ మ్యాచ్‌లు. అయితే, సెప్టెంబర్ 15న యూఏఈ, ఒమన్ మధ్య జరిగే పగటి మ్యాచ్ సమయాలలో ఎలాంటి మార్పు లేదు. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతుంది.

# రాజస్థాన్ రాయల్స్‌కు రాహుల్ ద్రవిడ్ గుడ్ బై!

రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి రాహుల్ ద్రవిడ్ తప్పుకున్నాడు. ఈ విషయాన్ని రాజస్థాన్ రాయల్స్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ ఇచ్చిన అదనపు బాధ్యతలను స్వీకరించేందుకు ద్రవిడ్ నిరాకరించినట్లు పేర్కొంది. రాహుల్ ద్రవిడ్ అందించిన సేవలకు రాజస్థాన్ రాయల్స్ కృతజ్ఞతలు తెలిపింది. పింక్ జెర్సీలో మీ ఉనికి యువ ఆటగాళ్లతో పాటు అనుభవజ్ఞులకు కూడా స్ఫూర్తినిచ్చింది. మీరు ఎప్పటికీ ఒక రాయల్. మీ సేవలకు ధన్యవాదాలు'అనే క్యాప్షన్‌తో వీడ్కోలు పోస్ట్‌ను షేర్ చేసింది. మరో పోస్ట్‌లో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసిందని పేర్కొంది. 'రాజస్థాన్ రాయల్స్ జట్టు హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసింది. రాహుల్ చాలా ఏళ్లుగా రాజస్థాన్ రాయల్స్ ప్రయాణంలో కీలక వ్యక్తిగా ఉన్నారు. ఆయన నాయకత్వం ఒక తరాన్ని ప్రభావితం చేసింది. జట్టులో బలమైన విలువలను నింపింది. ఫ్రాంచైజీ సంస్కృతిపై చెరగని ముద్ర వేసింది. ఫ్రాంచైజీ నిర్మాణ సమీక్షలో భాగంగా.. రాహుల్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. కానీ ఆయన అందుకు నిరాకరించారు. రాజస్థాన్ రాయల్స్‌తో పాటు ఆటగాళ్లు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానులు రాహుల్ ద్రవిడ్ సేవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.'అని పేర్కొంది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 46 మ్యాచ్‌లు ఆడిన ద్రవిడ్.. గతేడాది హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న ద్రవిడ్.. ఐపీఎల్‌లో కోచ్‌గా రీఎంట్రీ ఇచ్చాడు. అతని పర్యవేక్షణలో రాజస్థాన్ రాయల్స్ 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు వేటుకు గురైన రెండో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ నిలిచాడు. ఇప్పటికే కోల్‌కతా నైట్‌రైడర్స్ తమ హెడ్ కోచ్ బాధ్యతల నుంచి చంద్రకాంత్ పండిట్‌ను తప్పించింది. ఐపీఎల్ 2023 సీజన్‌కు ముందు అతను ఆ జట్టులో చేరగా.. ఐపీఎల్ 2024 టైటిల్‌ను కేకేఆర్ గెలుచుకుంది. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది.

# మరో కాంస్యంతో మెరిసిన సాత్విక్, చిరాగ్ జోడీ

- అద్వితీయం
- ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప

పారిస్: నిరుడు పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ షెట్టి క్వార్టర్‌ఫైనల్లోనే పరాజయం పాలై నిరాశగా వెనుదిరిగింది. సరిగ్గా ఏడాది తిరిగే సరికి.. అదే వేదిక.. కానీ టోర్నీ ప్రపంచ చాంపియన్‌షిప్.. ఈసారి ఫలితం కూడా మారింది. విశ్వక్రీడల్లో పతకం దూరమైనా, ప్రపంచ టోర్నీలో కాంస్యం సాధించి సాత్విక్, చిరాగ్ జంట అబ్బురపరిచింది. శనివారం అర్ధరాత్రి ఇక్కడ జరిగిన పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో ప్రపంచ తొమ్మిదో ర్యాంక్ జోడీ సాత్విక్/చిరాగ్ 19-21, 21-18, 12-21తో ప్రపంచ 11వ ర్యాంకరైన చైనా జంట చెన్ బో యాంగ్/లియు యీ చేతిలో పోరాడి ఓడింది. సెమీస్ ఓటమితో సాత్విక్ ద్వయం కంచు పతకానికే పరిమితమైనా.. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రెండోసారి పతకం నెగ్గి అ'ద్వితీయ'ం అనిపించుకుంది. ఈ మెగా టోర్నీలో రెండు పతకాలు సాధించిన భారత డబుల్స్ జోడీగా సరికొత్త చరిత్ర సృష్టించింది. 2022 టోక్యోలో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్‌లో సాత్విక్/చిరాగ్ జంట కాంస్యం సాధించిన సంగతి తెలిసిందే.

షి యుకి, యమగూచిలకు సింగిల్స్ టైటిళ్లు: ప్రపంచ చాంపియన్‌షిప్ సింగిల్స్ టైటిళ్లను షి యుకి (చైనా), అకానె యమగూచి (జపాన్) దక్కించుకున్నారు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో షి యుకి 19-21, 21-10, 21-18తో కున్లావత్ విటిసార్న్ (థాయ్‌లాండ్)పై గెలిచి విజేతగా నిలిచాడు. ఆండెర్స్ ఆంటోన్సెన్ (డెన్మార్క్), విక్టర్ లాయ్ (కెనడా) కాంస్య పతకాలతో సరిపెట్టుకున్నారు. మహిళల సింగిల్స్ టైటిల్ పోరులో యమగూచి 21-9, 21-13తో చైనా స్టార్ చెన్ యుఫీని చిత్తుచేసి స్వర్ణం అందుకుంది.



అన్ సే యంగ్ (కొరియా), క్వార్టర్స్‌లో సింధును ఓడించిన పుత్రి కుసుమ వర్దాని (ఇండోనేసియా) కాంస్య పతకాలు సాధించారు. కొరియా జంట సియో సంగ్ జే/కిమ్ వోన్ హో 21-17, 21-12తో చైనా జోడీ చెన్ బో యాంగ్/లూ యికి షాకిచ్చి పురుషుల డబుల్స్ చాంపియన్‌గా నిలిచింది.

ఇప్పటిదాకా ప్రపంచ చాంపియన్‌షిపలో భారత షట్లర్లు సాధించిన పతకాలు. మహిళల సింగిల్స్‌లో సింధు (ఓ స్వర్ణం, రెండు రజతాలు, రెండు కాంస్యాలు), సైనా నెహ్వాల్ (ఓ రజతం, ఓ కాంస్యం), మహిళల డబుల్స్‌లో జ్వాల/అశ్వినీ (కాంస్యం), పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్ (రజతం), ప్రకాశ్ పదుకోన్ (కాంస్యం), సాయి ప్రణీత్ (కాంస్యం), ప్రణయ్ (కాంస్యం), లక్ష్య సేన్ (కాంస్యం), పురుషుల డబుల్స్‌లో సాత్విక్/చిరాగ్ (రెండు కాంస్యాలు) పతకాలు గెలిచారు.


## అడ్డంకులు అధిగమించి..

గతేడాది పారిస్ విశ్వక్రీడల వైఫల్యం నుంచి కోలుకోవడానికి అమలాపురం కుర్రాడు సాత్విక్, ముంబై షట్లర్ చిరాగ్‌కు చాలా రోజులే పట్టింది. ఒలింపిక్స్ తర్వాత ఏకంగా మూడున్నర నెలలపాటు విశ్రాంతి తీసుకొన్నారు. ఆ తర్వాత 2024 నవంబరులో చైనా మాస్టర్స్ బరిలోకి దిగిన సాత్విక్ జంట సెమీస్ చేరింది. అయితే, చిరాగ్ వెన్నునొప్పితో బాధపడడంతో మళ్లీ రెండు నెలలు ఆటకు దూరమైంది. జనవరిలో రీఎంట్రీ ఇచ్చిన ఈ జోడీ.. మలేసియా ఓపెన్, ఇండియా ఓపెన్‌లో సెమీస చేరింది. క్రమంగా పరిస్థితులు గాడిలో పడుతున్న సమయంలో ఫిబ్రవరిలో సాత్విక్ తండ్రి మరణం విషాదాన్ని మిగిల్చింది. చిరాగ్‌తో కలిసి ఖేల్‌రత్న అవార్డు అందుకునేందుకు వెళ్తున్న సమయంలో సాత్విక్ తండ్రి కాశీ విశ్వనాథం గుండెపోటుతో మరణించాడు. ఈ విషాదం నుంచి తేరుకొని బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో సాత్విక్ జంట పోటీపడ్డా.. ఆ టోర్నీలో రాణించలేకపోయింది. ఇలా ఎన్నో అడ్డంకులను అధిగమిస్తూనే సాత్విక్, చిరాగ్ ద్వయం వరల్డ్ చాంపియన్‌షిపనకు సిద్ధమైంది. కానీ, ఈ టోర్నీలో మాత్రం ఎక్కడా తడబడకుండా సెమీస్‌దాకా చేరి పతకాన్ని ఖాయం చేసుకుంది. ప్రీక్వార్టర్స్‌లో ఆరో సీడ్, చైనా జోడీ లియాంగ్-వాంగ్ చాంగ్‌లను ఓడించిన సాత్విక్ ద్వయం.. క్వార్టర్స్‌లో ఆరొన్ చియా-సో వూ యిక్జీపై నెగ్గిన తీరు అద్భుతం. ఇక, సెమీస్‌లో ఓడినా, ఓవరాల్‌గా రెండో ప్రపంచ పతకంతో సాత్విక్ జంట కెరీర్‌లో మరో మెట్టు పైకెక్కింది.

# కన్యాకుమారి మూవీ రివ్యూ

నాలుగేళ్ళ క్రితం ఆనంద్ దేవరకొండతో 'పుష్పక విమానం' సినిమాను తెరకెక్కించిన సృజన్ అట్టాడ ఇప్పుడు తనే నిర్మాతగా మారి స్వీయ దర్శకత్వంలో 'కన్యా కుమారి' సినిమా తీశాడు. చిత్రం ఏమంటే... 'పుష్పక విమానం', 'కన్యాకుమారి' రెండూ కూడా రిపీట్ టైటిల్సే. 'పుష్పక విమానం'లో ప్రధాన పాత్రను పోషించిన గీత్ సైని . ఇప్పుడీ 'కన్యాకుమారి'లో టైటిల్ రోల్ ప్లే చేసింది. ఈ మూవీ చూసిన నటి మధుశాలిని సమర్పకురాలిగా వ్యవహరించడానికి ముందుకొచ్చింది. అలానే సినిమా నచ్చడంతో థియేట్రికల్ రిలీజ్ బాధ్యతలను ప్రముఖ నిర్మాత బన్నీ వాసు భుజానికెత్తుకున్నాడు. మరి వీరికి నచ్చిన 'కన్యాకుమారి' ఎలా ఉందో చూద్దాం...

భిన్నమైన జీవిత లక్ష్యాలు ఉన్న ఓ అబ్బాయి, ఓ అమ్మాయి ప్రేమలో పడితే ఎలా ఉంటుందనేదే 'కన్యాకుమారి' చిత్రం. శ్రీకాకుళం జిల్లాలోని ఓ పల్లెటూరిలో వ్యవసాయం చేసుకుంటూ ఉంటాడు తిరుపతి (శ్రీచరణ్ రాచకొండ ఆపక్క ఊరిలో ఉండే కన్యాకుమారి (గీత్ సైని) డిగ్రీ చదివి, సేల్స్ గర్ల్ గా పనిచేస్తూ ఉంటుంది. కన్యాకుమారి, తిరుపతి ఒకే స్కూల్లో చదువుకుంటారు. అప్పటి నుంచే కన్యాకుమారి అంటే



తిరుపతికి ఇష్టం. ఏడో తరగతిలోనే చదువు ఆపేసి... తన కిష్టమైన వ్యవసాయంలో దిగిపోతాడు తిరుపతి. ఆడపిల్లకు పెద్ద చదువులు ఎందుకని ఇంట్లో వాళ్ళు కట్టడి చేయడంతో డిగ్రీతో చదువు ఆపేస్తుంది కన్యాకుమారి. బాగా చదువుకున్న వాడిని పెళ్ళి చేసుకుని, సిటీకి వెళ్ళిపోయి, అక్కడ ఇంజనీరింగ్ చేసి సాఫ్ట్ వేర్ జాబ్ చేయాలని కన్యాకుమారి కలలుకంటూ ఉంటుంది.

రైతు అనే కారణంగా తిరుపతికి పెళ్ళి సంబంధాలు రావు. ఆ సమయంలో అతని మనసు కన్యాకుమారి వైపు మళ్ళుతుంది. ఆమెను ఎలాగైనా పెళ్ళి చేసుకోవాలని అనుకుంటాడు. చదువుకున్న వాడిని పెళ్ళాడాలనుకున్న కన్యాకుమారి... తిరుపతి ప్రేమను అంగీకరించిందా? రైతుగా సొంత ఊరిలోనే ఉండాలనుకున్న తిరుపతి ప్రేమ కోసం తన ఆశయాన్ని పక్కన పెట్టేశాడా? రెండు భిన్న ధృవాల్లాంటి వీరిద్దరి జీవితం ఎలాంటి మలుపులు తిరిగిందన్నది మిగతా కథ.

కళింగాంధ్ర నేపథ్యంలో తెలుగులో చాలా తక్కువ సినిమాలు వచ్చాయి. ఆ మధ్య వచ్చిన వెన్నెల కిశోర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' అందులో ఒకటి. మళ్లీ ఇప్పుడీ 'కన్యాకుమారి' వచ్చింది. రైతుల కష్టాలు కడగళ్ల నేపథ్యంలో గతంలో చాలానే సినిమాలు వచ్చాయి. కానీ ఇది ఆ తరహా రైతు కథ కాదు. లాభసాటి వ్యవసాయం చేస్తున్నా... రైతు అనే కారణంగా పెళ్ళి కాని ఓ కుర్రాడి కథ. అలానే మధ్యతరగతి కుటుంబాలలో నిరాదరణకు గురయ్యే ఓ అమ్మాయి వ్యథ.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609